Reg. No.3435/57 Postal Reg. No. H/HD 901/2006-8

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్రబ్రహ్మ సమాజ పక్షమున 1914 నుండి ప్రచురింపబడుచున్నది.

# DHARMASADHANI

A JOURNAL IN TELUGU & ENGLISH DEVOTED TO SPIRITUAL, MORAL, SOCIAL AND CULTURAL IDEALS, PUBLISHED BY ANDHRA BRAHMO SAMAJAM SINCE 1914

సంపుటి (22) March మార్చి 2018 సంచిక (1)



Editor : Ravi Sankar Banda Associate Editor : Ch.Keshav Chand

చిరునామా : హైదరాబాద్ దక్కన్ బ్రహ్మ సమాజ మందిరము, హనుమాన్ టేక్‌డి, అబిడ్స్, హైదరాబాదు – 500 001.

Address : Hyderabad Deccan Brahma Samaj Mandir, Hanuman Takedi, Abids, Hyderabad - 500 001.

Telephone : 07093927442, 07093927443

E-mail :info@dharmasadhani.org website : www.dharmasadhani.org

సంపాదక వర్గము :

దాములూరి మధు బిందు, సిలువేరు సుదర్శన్, దేవగుప్తాపు సార్వభౌమారావు

Printed & Published by M. Ajay Gowtham for the Andhra Brahmo Samaj, Hyderabad

Printed at Saptagiri Printing Works, Vidyanagar, Hyderabad - 500 044.

చందా : రూ. 100/- (3 సం॥లకు) పోషకులు (PATRON) రూ. 500/- విడి పత్రిక :రూ. 10/-

# విషయ సూచిక


| | | | | |
|---|---|---|---|---|
| 1. | సంపాదకీయం | : | బందా రవి శంకర్ | 1 |
| 2. | సృష్టి కర్తతో సంభాషణ | : | డా. జ్యోత్స్న ఇలియాస్ | 3 |
| 3. | బ్రాహ్మధర్మము | : | మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ | 4 |
| 4. | మూర్తిపూజ | : | స్వామి దయానంద సరస్వతి | 7 |
| 5. | బహు భార్యత్వము | : | శ్రీ కందుకూరి వీరేశలింగం | 10 |
| 6. | దయానంద సరస్వతి | : | సిలువేరు సుదర్శన్ | 12 |
| 7. | బ్రహ్మధర్మ కవయిత్రి – శ్రీమతి పంతగడ శేషమ్మ | : | గణేష్ శంకర్ | 14 |
| 8. | ఆచార్య పున్నావఝ్ఝుల సీతారామబ్రహ్మంగారు | : | డా॥ గోగులపాటి లక్ష్మీపతి | 15 |
| 9. | Benevolent, Universal and Saintly Rammohan | : | Kalyanmayee Chattopadhyay | 16 |
| 10. | Sri Raghupathi Venkataratnam Naidu | : | K. Rajani | 17 |
| 11. | Trust Deed of Brahmo Samaj | : | | 19 |
| 12. | Dr. T. Rajyalakshmi Sasibhushan | : | | 20 |
| 13. | Are we the same Brahmos | : | Sucheta Pradhan | 21 |
| 14. | విరాళములు, సమాజ వార్తలు | : | | 22,23 |
| 15. | బ్రహ్మ సమాజ క్యాలెండర్ (మార్చి, ఏప్రిల్) | : | చల్లా కేశవచంద్ | 24 |


బ్రహ్మ సమాజమును శ్రీ రాజా రామ్మోహన్ రాయ్ 1828లో స్థాపించారు. అత్యంత ప్రాచీనములు, సనాతనములైన వేద గ్రంథాలలో వివరించబడిన ఏకేశ్వరోపాసన, సర్వమత సౌభ్రాతృత్వం, హేతుపూర్వక మత దృక్పథం, వసుధైకకుటుంబం వంటి సిద్ధాంతాలను అనుసరించు వారి సమూహమే బ్రహ్మసమాజం. మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్, బ్రహ్మానంద కేశవచంద్ర సేన్, పండిట్ శివనాథ శాస్త్రి, కందుకూరి వీరేశలింగం పంతులు, బ్రహ్మర్షి రఘుపతి వెంకట రత్నం నాయుడు మొదలైన వారు దీనిని ఎంతో వ్యాప్తి చేసారు.



DHARMASADHANI

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్రబ్రహ్మసమాజ పక్షమున 1914 నుంచి ప్రచురింపబడుచున్నది.

సంపుటి (22) March మార్చి 2018 సంచిక (2)

సంపాదకీయం

## ఇన్ద్రో విశ్వస్య రాజతి

- బందా రవి శంకర్

గత సంచిక యందు గోవిందః, గోపాః, విష్ణుః, నారాయణః ఇత్యాది దివ్యమైన పరమేశ్వర నామములకు సంబంధించిన అపోహల గురించి తెలుసుకున్నాము. ఈ సంచిక యందు పరమేశ్వరుని నామములలో అత్యంత ముఖ్యమైన, దివ్యమైన ఇన్ద్రః నామము గురించి తెలుసుకొందాము.

ఇన్ద్రః నామము వేదముల యందు పరమేశ్వరుడిని మాత్రమే సూచించును. ఇన్ద్రః అనిన పరమైశ్వర్యశాలి. పరమైశ్వర్యశాలియైన పరమేశ్వరుడే విశ్వమందు గల అన్ని సంపదలకు అధిపతి. అనగా ఆయనయే నాశరహితమైన మోక్షపథమునకు (స్వర్గమునకు), మహత్తునకు, నక్షత్ర గ్రహమండలములకు, భూమికి, భూమిపై గల సమస్త పశుపక్ష్యాదులకు, నదులకు, సముద్రములకు, వానియందు దాగియున్న అన్ని రకములైన చిత్ర విచిత్రమైన సంపదలకు అధిపతి. పరమేశ్వరుని ఐశ్వర్యమునకు ఏవిధమైన పరిమితులుండవు. ఆయన ఐశ్వర్యమును కొలవలేము మరియు ఎవరి ఐశ్వర్యముతో పోల్చలేము. మనిషి ఐశ్వర్యము కేవలము భూమిపై ఉన్న కొన్ని రకముల సంపదలకు మాత్రమే పరిమితమై ఉంటుంది. ఈ సంపదను కూడా మనిషి కేవలము జీవించి ఉన్నంత కాలము మాత్రమే తనదిగా భావించగలడు. మనిషి తన కర్మలను తప్ప తనదిగా భ్రమించిన ఏ సంపదను కూడా మరణానంతరము తనతో పాటు తీసుకొనిపోలేడు. మనిషి తనది అనుకున్న సంపదంతా కూడా కాల ప్రవాహములో అనేక మార్పులకు చేర్పులకు లోనై పరులకు హస్తగతమౌతుంది. కాని పరమేశ్వరుడే విశ్వమందున్న సకల ఐశ్వర్యములకు శాశ్వతమైన అధిపతియని, ఆయనే విశ్వమంతటిని పాలించువాడని గ్రహించవలెను. ఈ విషయములను క్రింది వేదమంత్రము ధృవీకరించుచున్నది.

**ఇన్ద్రో విశ్వస్య రాజతి శన్నో అస్తు ద్విపదే శం చతుష్పదే ॥**
**(యజుః-36-08)**

**తాత్పర్యము:** పరమేశ్వరుడు విశ్వమునకంతటికీ ప్రకాశకుడుగా, పాలకుడిగా, రాజుగా విరాజిల్లుచున్నాడు. ఆయనయే మన ఎల్లరిపైనా బ్రహ్మధర్మ శుభములను వర్షింపచేయును గాక.

పరమేశ్వరుడిని ఇన్ద్రః నామముతో ఎంతో ఉన్నతముగా, ఎన్నో వేలసార్లు వేదములయందు కీర్తించినప్పటికి, తర్వాత కాలంలో వచ్చిన పురాణములు, ఇతిహాసములు ఇత్యాది అవైదిక గ్రంథములు ఇన్ద్రః నామమును కించపరిచే విధముగా, చులకన చేసే విధముగా వేద విరుద్ధమైన అనేక కట్టు కథలను కల్పించాయి. ఈ కథల వలన ఇన్ద్రః నామమునకు గల ప్రాముఖ్యత చాలా తగ్గిపోయి అనేక అపోహలు మొదలైనాయి. బౌద్ధ, జైన మతాలలో కూడా ఇంద్రుడిని పునర్జన్మలతో బాధపడే దేవునిగా చిత్రీకరించారు. అవైదిక గ్రంథముల ప్రకారం ఇన్ద్రః నామము అరిషడ్వర్గములు, దురలవాట్లు కల్గిన ఊహాజనితమైన ఒక దేవుని పాత్రను (character) సూచించును. ఇంకా ఈ గ్రంథములయందు ఇంద్రుడిని మత్తుపదార్థాలకు బానిసగా, స్త్రీ లోలుడిగా, అనైతికమైన పనులు చేసి ఇబ్బందులను ఎదుర్కొనే మూర్ఖునిగా చిత్రీకరించారు.

వేదములయందు సమస్త ఐశ్వర్యములకు అధిపతి, సర్వజగద్రక్షకుడు, సర్వజీవ పోషకుడైన పరమేశ్వరుడే

నాశరహితమైన మోక్షపథమునకు (స్వర్గమునకు) కూడా అధిపతియని, ఆయన మానవుడు ఆచరించిన కర్మఫలములను అనుసరించి స్వర్గమును ప్రసాదించునని తెలిపారు. ఇంకా ఈ స్వర్గమును పొందుటయే మానవుని జీవిత లక్ష్యమని కూడా తెలిపినారు. ఈ విషయములను ఈ క్రింది వేదమంత్రము సమర్థించుచున్నది.

**అర్చన్త్యర్కం మరుత: స్వర్కా ఆ స్తోభతి శ్రుతో యువా స ఇన్ద్ర:॥ (సామ ఉత్తర-05-02-01-09)**

**తాత్పర్యము:** "స్వర్గమును వెలిగించువాడు, సర్వోత్తమ ప్రకాశ స్వరూపుడైన పరమేశ్వరుడినే మరణ ధర్మము గలిగిన మనుష్యులెల్లరు ఆరాధించవలెను, ఉపాసించవలెను. పరమైశ్వర్యశాలి పరమేశ్వరుడినే కర్మల ఫలితమునిచ్చువానిగా మోక్షము నిచ్చు వానిగా మనుష్యులెల్లరు తెలుసుకోవలెను".

ఇంత చక్కగా వేదములయందు స్వర్గము యొక్క ప్రాముఖ్యత గురించి, దానిని పొందుటకు మనిషి నడుచుకొనవలసిన విధివిధానముల గురించి స్పష్టముగా తెలుపబడినప్పటికి, అవైదిక గ్రంథాలు స్వర్గము పేరు వింటేనే మనస్సులో చులకన భావన కలిగే విధంగా అనేక తప్పుడు కథలను కల్పించాయి. పురాణముల యందు తెలుపబడిన ఈ క్రింది కథలను పరిశీలించిన ఎడల ఈ విషయములు స్పష్టమగును. కొన్ని కథల ప్రకారం ఇంద్రుడు స్వర్గలోకమునకు రాజని, అతని ఆధీనంలో రంభ, ఊర్వశి, మేనక వంటి అందమైన నాట్యగత్తెలు ఉంటారని వాళ్ళు స్వర్గంలో ఉన్న వారందరిని తమ నృత్యంతో అలరిస్తారని తెలిపారు. కొన్ని పురాణాలు స్వర్గలోకమనేది మేరు పర్వతం పైన ఉన్న లోకమని, దీనికి రాజధాని అమరావతియని, ద్వారపాలకుడు ఐరావతమని, వైకుంఠమును ప్రాప్తించుకోలేని మనుషులు ఈ లోకానికి వెళ్తారని తెలిపాయి. స్వర్గాధిపతి పదవిని వెయ్యి అశ్వమేధ యాగాలు, తపస్సులు, బలులు చేస్తే ఎవ్వరైనా అధిరోహించగలరని తెలిపారు. అందువలన స్వర్గాధిపతి పదవిలో ఉన్న ఇంద్రుడు తనను తన పదవి నుంచి పడగొడతాడేమోనని నిత్యము భయపడుతుంటాడని, తన పదవిపై ఆశతో, స్వార్థంతో యాగాలు, తపస్సులు చేసే మనుష్యులను ఇబ్బంది పెడుతుంటాడని రాసారు.

సాధారణముగా అధిక ఆస్తులు, ధన కనకాది వస్తువులు గలవానిని ఐశ్వర్యవంతుడనుట పరిపాటి. కాని వాస్తవముగా అట్టి వానిని కేవలము ధనికుడని మాత్రమే అనవలెను. ఏలయనగా అతని ఆధిపత్యము, ఏ మబ్బులనూ వర్షింపజాలదు, గాలిని వీయింపజాలదు, చివరకు గడ్డిపరకనైనా కదిలింపజాలదు. ఐశ్వర్యము అనిన సాధారణముగా మనము ఎంతో విలువైనవిగా భావించే డబ్బు, బంగారము, భూమి ఇత్యాది ప్రాపంచిక ధనములు మాత్రమే కాజాలవు. మోక్షసాధన యందు తోడ్పడు సహనము, దయ, క్షమ, ధైర్యము, జ్ఞానము ఇత్యాది సద్గుణ సంపత్తియే నిజమైన ఐశ్వర్యమని విద్వాంసులు తెలిపియున్నారు. విశ్వమునందు గల ఇట్టి సకల ఐశ్వర్యములకు కేవలము ఈశ్వరుడే అధిపతియని, ఆయనయే తన ఐశ్వర్యముల నుండి ఉత్తమోత్తములైన దానములను ఒసంగునని క్రింద తెలిపిన వేద మంత్రములు ధృవీకరించుచున్నవి.

**ఋషిర్ హి పూర్వజా అస్యేక ఈశాన ఓజసాం ఇన్ద్ర చోష్కూయసే వసు ॥ (ఋగ్-5-8-17-1)**

**తాత్పర్యము:** "మహదైశ్వర్యశాలియగు పరమేశ్వరుడు నిశ్చయముగా అన్నింటి కన్నా ప్రథముడు, శాశ్వతుడు, అద్వితీయుడు, సమస్త విశ్వమునకు అధిపతియై ఉన్నాడు. ఆయన వాత్సల్య పూర్వకముగా ఎల్లరకు అత్యున్నతమైన ఆశ్రయములను, ఆహారములను ఎటువంటి ప్రతిఫలమును ఆశించకుండా అందించును మరియు అమితమైన పరాక్రమముతో రక్షణను కల్పించును".

ఈ విధముగా వేదముల యందు ఇన్ద్ర: నామము గురించి సుస్పష్టముగా, మహోన్నతముగా తెలిపినప్పటికి, కొన్ని పురాణాలలో ఈ నామము గురించి అత్యంత జుగుప్సాకరమైన కథలను కూడా రాసారు. ఉదాహరణకు ఈ క్రింది కథను గమనించండి. అహల్య అను ఒక అందమైన స్త్రీ గౌతముని భార్య అట. బ్రహ్మ ఆమెను అందం నుంచి పుట్టించాడట. గౌతమునికి భార్య అయినప్పటికి, స్త్రీ లోలుడైన ఇంద్రుడు నైతిక విలువలు మరచి, ఆమెను మోహించి ఆశించాడట. ఏదో ఒక దుష్ట పన్నాగంతో అహల్యను పొందాలని భావించిన ఇంద్రుడు ప్రతి రోజు గౌతముని ఆశ్రమానికి వెళ్ళి గౌతముని అలవాట్లను గమనించటం మొదలు పెట్టాడట. గౌతమునికి ప్రతి రోజు తెల్లవారుఝామునే సంధ్య వార్చుకోవటానికి నదికి వెళ్ళే అలవాటు ఉండేదట. ఒకరోజు ఇంద్రుని కుట్రతో సమయాని కంటే ముందే కోడికూత కూయగా గౌతముడు సమయమైందని భ్రమించి నదీ తీరానికి వెళ్ళాడట. అప్పుడు మాయావి ఇంద్రుడు గౌతముని రూపంలో వచ్చి అహల్యను లోబరుచుకుంటాడట. నదీతీరం నుంచి గౌతముడు తిరిగి వచ్చేసరికి ఇంద్రుడు భయపడి పిల్లిలా మారి పారిపోదామని ప్రయత్నిస్తాడట. ఇది గమనించిన గౌతముడు ఆగ్రహించి "ఓరీ నువ్వు ఎవరివో నాకు తెలుసు, పర స్త్రీల పట్ల నీకు గల మోహం కూడా నాకు తెలుసు, ఇంత జుగుప్సాకరమైన

ఆలోచనలు చేసే నీకు శరీరమంతా అతి నీచమైన శరీర భాగాలు వచ్చును గాక. ఎందుకంటే నీ మనస్సులో ఎప్పుడు ఎటువంటి ఆలోచనలు మెదులుతూ ఉంటాయో అందరికి తెలియాలి” అని ఇంద్రుడిని శపిస్తాడట. దానితో ఎవరికి చెప్పుకోలేని విధంగా ఇంద్రుని పరిస్థితి తయారైందట, అప్పుడు ఇంద్రుడు అట్టి శరీరంతో ఎవరికి కనపడలేక దు:ఖితుడై ఒక గదిలోనే ఉండిపోగా, అతని విధులన్ని నిర్వర్తించలేకపోతున్నాడని మిగిలిన దేవతలు అందరు కలిసి బ్రహ్మను ప్రార్థించగా, బ్రహ్మ గౌతముని బ్రతిమాలగా, గౌతముడు ఆ శరీర భాగాలన్ని కళ్ళుగా మారతాయి అని శాపాన్ని మారుస్తాడట.

ఇటువంటి అశ్లీలమైన, జుగుప్సాకరమైన కథలు చదివితే ఎవరి మనస్సులోనైనా ఆధ్యాత్మికమైన ఆలోచనలు కలుగుతాయా? ఒక్కసారి ఆలోచించండి. వ్యభిచారం అత్యంత దారుణమైన పాపమని, పరాయి స్త్రీని చూడటం కూడా తప్పని వేదం ప్రబోధిస్తుంది. కాని ఇందుకు విరుద్ధముగా ఆధ్యాత్మికత పేరుతో ఇన్ద్ర: నామమును వక్రీకరించి, అశ్లీలమైన కథలను, పాత్రలను సృష్టించి, ప్రజలను సనాతన బ్రహ్మధర్మము నుండి పూర్తిగా మార్గభ్రష్టులుగా చేసారు. ఇంతకంటే మహా పాపము, భావదౌర్భాగ్యము వేరేదైనా ఉంటుందా? పరమేశ్వరుడు ఇటువంటి హేయమైన పాపముల నుండి మనందరిని రక్షించి చక్కటి వివేకముతో నిజానిజాలను తెలుసుకొని స్వర్గ సాఫల్యమును పొందే మహద్భాగ్యమును ప్రసాదించును గాక.

✦

---

## సృష్టికర్తతో సంభాషణ

– స్వేచ్ఛానువాదం : డా.జ్యోత్స్న ఇలియాస్

జవాబు:– నేను లోగడ నీకు చెప్పాను. అనిర్వచనీయమైన దానిని వచించే ప్రయత్నంలో మతం రూపుదిద్దుకుంది. మాటల్లో చెప్పలేని దానిని సిద్ధాంతీకరించే ప్రయత్నం చేస్తోంది.

ప్రశ్న:– అందుకే, మా శాస్త్రజ్ఞులు సరిగ్గానే చెప్పారు కదా అని నిన్ను అడిగాను.

జవాబు:– ఔను, కాదు – ఈ రెండూ నీ ప్రశ్నకి సమాధానాలే! చెబుతా విను.

రెప్పపాటు సమయంలో నేను ఈ లోకాన్ని సృష్టించాను. కనురెప్ప మూసి తెరిచేలోగా సృష్టి ఆవిర్భవించింది. అది కాలక్రమేణా సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలు అని మీరు వ్యవహరించే కాలంలో పరిణామం చెంది, వికాసం పొందింది... నా కొలమానంలో నేను లిప్తపాటు అంటున్న కాలాన్ని మీరు వేరే పేర్లతో వ్యవహరిస్తున్నారు. ఏదైనా మీ దృక్పథాన్ని బట్టి ఉంటుంది. అయినా, ఆ మహత్తర క్షణాన్ని... సృష్టి ఉద్భవించిన ఆ పవిత్ర క్షణాన్ని – ఏ పేరుతో పిలుస్తేనేమి? క్షణమో, శతాబ్దమో – ఏ పేరయితే నేమి? జీవితంలో కొన్ని విషయాలు లేదా అంశాలను గురించిన మర్మం – బోధపడని భాగం అంటే అర్థంకాని అంశం, అలాగే ఉండిపోయినా నష్టంలేదు. దానికి ఉన్న ప్రాముఖ్యం కొరవడదు. అది అలాగే పవిత్రంగా, తన సహజ తత్త్వంతోనే మిగిలిపోతుంది. అలాగే ఉండనివ్వచ్చుకదా!

ప్రశ్న:– కానీ జిజ్ఞాస, కుతూహలం, తెలుసుకోవాలి అనే ఆసక్తి మా సహజనైజం కదా? ఆసక్తి, కుతూహలం లేకపోతే ప్రగతి సాధ్యంకాదు కదా? అలా తెలుసుకోవాలనే....

జవాబు:– నిజమే... తెలియనిది అయితే తెలుసుకోవాలి... తెలిసినది మళ్ళీ తెలుసుకోవాలా? మీకు అంతా తెలిసిందే! తెలియనిది ఏమీలేదని పదే పదే నేను చెప్తున్నాను కదా! – కానీ, సమస్య ఏమిటంటే మీరు అర్థం చేసుకున్నదే సత్యం అని మీరు అనుకుంటున్నారు. సత్యాన్ని దాని స్వస్వరూపంలో అర్థంచేసుకోడంలేదు. సత్యమని మీరు అనుకుంటున్నదానినే సత్యమని భావిస్తున్నారు – ఆ రెంటికీ ఉన్న అంతరాన్ని మీరు గుర్తించలేక పోతున్నారు. అంతరాన్ని గుర్తించక, నాకు తెలిసినది, నేను నమ్మినదే సత్యం అని ఎవరికివారు తృప్తిపడుతున్నారు. మీ భావాలకు అనుగుణంగా ఉన్న మాటలు, వ్రాతలు, ప్రవచనాలు, గ్రంథాలను మనస్ఫూర్తిగా స్వీకరించి, విరుద్ధమనిపించిన వాటిని పూర్తిగా విసర్జిస్తున్నారు. మీ జిజ్ఞాసను సంతృప్తి పరుస్తున్నామని అపోహపడుతున్నారు. జ్ఞాన సముపార్జన చేస్తున్నామన్న భ్రమలో పడుతున్నారు. మీకు నచ్చినదైతే జ్ఞానం, నచ్చకుంటే అజ్ఞానం, అబద్ధం అంతేనా?

మన ప్రస్తుత సంభాషణను కూడా అసత్యం, అబద్ధం, భ్రాంతి అని కొందరు కొట్టిపారేయవచ్చు. మరికొందరు దీనిని యదాతథంగా స్వీకరించవచ్చు.

నేను చెప్తున్నది జాగ్రత్తగా విను, జీవితాన్ని అనుభవపూర్వకంగా అర్థం చేసుకోవాలన్న నీ సంకల్పానికి చేయూతగా, నీకు ఈ దేహం అనే సాధనం లభించింది. శరీరం ఒక పనిముట్టు వంటిది; నీ ఆయుధం వంటిది.

నీకు అది వాహనం లాంటిది. నీ సంకల్పాన్ని సాకారం చేసుకోవడానికి సహకరించే అత్యుత్తమ సాధనం నీ శరీరం.

నీ మనస్సు సంకల్పిస్తుంది.

నీ బుద్ధి ప్రణాళికవేస్తుంది.

నీ శరీరం - దేహం అనుభవిస్తుంది.

ఆ అనుభవం ద్వారా - నీ ఆత్మ తనను తాను గుర్తిస్తుంది... తన సంపూర్ణశక్తిని అర్థం చేసుకుంటుంది. ఆ అనుభవం తన సంకల్పానికి అనుగుణంగా లేదని భావిస్తే - వెంటనే దాన్ని మార్చుకుంటుంది. మనసు మార్చుకోవడం అని మీరు అంటుంటారే - అలాంటిదే అనుకో! మనస్సు, బుద్ధి, ఆత్మ - ఈ మూడు కలిసి సంయుక్తంగా పనిచేస్తాయి. మూడూ శక్తివంతమైనవే.

వాటి గమ్యం ఒక్కటే - మూడు పనులకు సమానమైన ప్రాముఖ్యం ఉంది. ఆలోచన, ఆచరణ, అనుభవం. - మూడూ సమానమే. ఇవి ఒక వృత్తంలో పరిభ్రమిస్తూ ఉంటాయి - ఏది ముందు, ఏది వెనుక? ఈ విషయాల గురించి ఆలోచించు. మనం మళ్ళీ కలుద్దాం.

**- నీల్ డోనాల్డ్ వాల్ష్ - ఆంగ్ల రచన**

**- "కన్వర్ సేషన్స్ విత్ గాడ్"**

**- సశేషము ✦**

---

మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ బ్రహ్మధర్మ ఆచార్యులు. ఆయన ఉన్నతమైన విలువలు, ఉత్తమమైన ఆధ్యాత్మిక భావనలు కలిగిన మహనీయులు. భగవంతుని తత్వములను, నియమములను చక్కగా అర్థము చేసుకొని ఆచరించిన పరమయోగీంద్రులు. శ్రీ దేవేంద్రనాథ్ రచించిన అమూల్యమైన గ్రంథరాజము "బ్రాహ్మధర్మము". దీనిలో రెండు ఖండములు, దాదాపుగా మూడు వందల శ్లోకములు గలవు. ప్రథమ ఖండములోని పదునాలుగు అధ్యాయములు ఆధ్యాత్మిక విషయములను తెలుపగా, చివరి రెండు అధ్యాయములు నైతిక విలువల గురించి తెలుపును. ద్వితీయ ఖండములోని పదహారు అధ్యాయములు ధర్మజీవనము యొక్క ప్రాముఖ్యతను ప్రశంసించుచు, ధర్మజీవనమును ఎన్నడు పరిత్యజించరాదని హెచ్చరించును. ధర్మమొక్కటే ఎప్పటికి విడువని ఆత్మబంధువని కావున మనిషి తనకు తాను సహాయము చేసుకొనుట కొరకు మరియు పరులను ఉద్ధరించుట కొరకు ధర్మమును ఆచరింపవలెనని ప్రబోధించును. మార్చి 2017 సంచిక నుండి ఈ గ్రంథము యొక్క తెలుగు అనువాదమును ప్రచురించుచున్నాము.

# బ్రాహ్మధర్మము

## ప్రథమ ఖండము - రెండవ అధ్యాయము

**- మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్**

**గత సంచిక తరువాయి భాగం....**

**1. <u>మూలము (శ్లోకము:)</u>**

**ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి నిమేషా ముహూర్తా అహోరాత్రాణ్యర్ధ మాసామాసాఋతవః సంవత్సరా ఇతి విధృతాస్తిష్ఠన్తి. (బృహ-3. అ-8. బ్రా-9. వా.)**

**పదార్థము:** హేగార్గి = ఓ గార్గి, ఏతస్యవై = ఈ, అక్షరస్య = నాశరహితుని యొక్క, ప్రశాసనే = ఆజ్ఞ వలననే, నిమేషా: = నిమిషములు, ముహూర్తా: = ముహూర్తములు, అహోరాత్రాణి = రాత్రింబగళ్ళు, అర్థమాసా: = పక్షములు, మాసా: = నెలలు, ఋతవ: = ఋతువులు, సంవత్సరా: = సంవత్సరములు, ఇతి = కాలము, విధృతా: = నిలుపబడినవై, తిష్ఠన్తి = ఉన్నవి.

**తాత్పర్యము:** "ఓ గార్గి, నాశరహితుడైన పరమేశ్వరుని శాసనము చేత, నిమిషములు, ముహూర్తములు, రాత్రి మరియు పగలు, పక్షములు, నెలలు, ఋతువులు, సంవత్సరములు మరియు కాలము సమస్తము నడుచుచు ఉన్నది. (ముహూర్తము అనునది కాల వ్యవధిని చెప్పుటకు ఉపయోగించు కొలమానము - ఉదా: ఒక గంట)".

**వ్యాఖ్యానము:** ఆయా కాలమునందు జరుగు సమస్త సృష్టి కార్యములు పరమేశ్వరుని నియమము వలననే జరుగుచున్నవి. కాలము కూడా ఆయన నియమమునకు లోబడే నడుస్తున్నది. ఆయన నియమములు మీరుటకు వీలుగానివి. వానికి లోబడక చిన్న పని కూడా జరుగదు.

**వివరణ:** పరమేశ్వరుని నియమములు ఉల్లంఘించుటకు వీలుకానటువంటివి. సృష్టి సమస్తము పరమేశ్వరుని నియమములకు, ఆజ్ఞలకు లోబడే నడుచుచున్నది. సంవత్సరములు, ఋతువులు, నెలలు, పక్షములు, పగళ్ళు, రాత్రులు ఇవన్నీ కూడా పరమేశ్వరుని ఆజ్ఞను పాటించుటలో చక్కటి ఉదాహరణలుగా ఉన్నవని ఈ శ్లోకము నందు చెప్పబడింది.

సాధారణముగా మనిషి అన్నీ తన అదుపులో ఉన్నాయని అనుకుంటాడు కాని కాలం అతని అదుపులో ఉండదు. క్షణాలు, నిమిషాలు, నెలలు, సంవత్సరాలుగా అది సాగిపోతునే ఉంటుంది. కాలం వెంట మనిషి పరిగెత్తాలే కాని కాలం ఎవరి కోసం ఆగదు. అయితే ఆ కాలం కూడా

పరమేశ్వరుని ఆజ్ఞకు లోబడే నడుస్తోంది. ఆయన విధించిన నియమములకు అనుగుణముగానే నడుచుకుంటుంది. ఈ విషయమును గ్రహించిన మనిషి తన సమయమును వృధా చేసుకొనక జీవితమంతా బ్రహ్మోపాసన, బ్రహ్మకర్మల వంటి ఉత్తమమైన పనులు చేస్తూ ఉంటాడు. జీవితమును సాఫల్యం చెందించుకుంటాడు.

**2. మూలము (శ్లోకము:)**

**ఏతస్య వా అక్షరస్య ప్రశాసనేగార్గి ప్రాచ్యోఽన్యానద్య: స్యన్దన్తే శ్వేతేభ్య: పర్వతేభ్య: ప్రతీచ్యోఽన్యా:**

**(బృహ-3. అ-8. బ్రా-9. వా.)**

**పదార్థము:** హేగార్గి = ఓ గార్గీ, ఏతస్యవై = ఈ, అక్షరస్య = క్షయరహితుని యొక్క, ప్రశాసనే = ఆజ్ఞ వలననే, శ్వేతేభ్య: = మంచు తెల్లగా ఉంది, పర్వతేభ్య: = కొండలనుండి, ప్రాచ్య: = తూర్పున, అన్యా: = కొన్ని, నద్య: = నదులు, ప్రతీచ్య: = పడమట మొదలగు అన్ని దిక్కులలో, అన్యా: = మరిన్ని నదులు, స్యన్దన్తే = ప్రవహించుచున్నవి.

**తాత్పర్యము:** "ఓ గార్గీ! నాశరహితుడైన పరమేశ్వరుని శాసనముచే మంచు తెల్లగా ఉన్నది. వివిధ దిశలలోని కొండలనుండి భూమి మొత్తం మీద అనేక నదులు ప్రవహించుచున్నవి. అవి భూమండలాన్ని సస్యశ్యామలం చేయుచున్నవి. జీవుల దాహార్తిని తీర్చుచున్నవి".

**వ్యాఖ్యానము:** జగన్నియామకుడైన పరమేశ్వరుని నియమము చేతనే నదులన్ని వివిధ దిశలలో ప్రవహించి, అసంఖ్యాకములైన జీవజాలానికి మిక్కిలి ఉపకారమును చేయుచున్నవి. మన కంటికి కనబడనంత దూరములో ఉండి, మనకు తెలియని ఏదో ఒక పర్వతము యొక్క ఒక భాగములో (వర్షము వలన) జలము కొంత చేరుచున్నది. ఆ జలరాశి ఎన్నో వందల మైళ్ళ దూరము ప్రయాణించి మన వద్దకు చేరుచున్నది. ఆ విధముగా మనకు ఎంతో దూరములో ఉన్న నది యొక్క జలమును కూడా మనము సునాయాసముగా పొందుచున్నాము. ఇది కేవలం జీవుల పై పరమపిత అయిన పరమేశ్వరుడు చూపు అమితమైన కరుణ, కృపయే కద!

**వివరణ:** కేవలం భగవంతుని నియమము ప్రకారము మాత్రమే నదులు వివిధ దిశలలో ప్రవహిస్తున్నాయని ఋషీశ్వరుడు ఈ శ్లోకమునందు బోధించుచున్నాడు.

సూర్యరశ్మి వలన సముద్రజలము ఆవిరిగా మారి పైకి ఎగిసి మేఘములు ఏర్పడుతున్నాయి. ఆ తరువాత ఈశ్వర నియమము చేత వీయు గాలులే మేఘాలను ఏదో ఒక దిశలోకి తీసుకెళ్తున్నాయి, వాటిని చల్లబరచి వర్షమును కురిపిస్తున్నాయి. పర్వతములపై కురవబడిన వర్షపు నీరు ఎన్నో నదులుగాను, సెలయేళ్ళుగాను మారి భూమి యందు గల మనుష్యుల, జంతుజాలాల అవసరములను తీరుస్తు ప్రవహించి తిరిగి సముద్రములో కలుస్తున్నాయి. ఇదంతా కూడా నిశ్చయముగా పరమేశ్వరుని అనుగ్రహము వలననే జరుగుచున్నది.

మానవుడు తన శాస్త్ర విజ్ఞానమును ఉపయోగించి మేఘాలు ఏ దిశగా కురియగలవో చెప్పగలడు కానీ వాటిని తనకు కావల్సిన దిశలోకి పూర్తిగా మళ్ళించుకోలేడు. అలాగే గాలి ఒక దిశలో వీయటానికి గల కారణాలు విశ్లేషించగలడేమో కానీ గాలిని నియంత్రించలేడు. ప్రకృతి పరమేశ్వరుని ఆజ్ఞకు లోబడి మాత్రమే నడుచుకుంటుంది. ఇది గ్రహించిన బుద్ధిమంతులైన పండితులు తాము కూడా ప్రకృతి వలె ఈశ్వరుని నియమములకు లోబడి జీవితమును గడుపుతారు.

**3. మూలము (శ్లోకము:)**

**యోవా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మిల్లోకే జుహోతి యజతే తపస్తప్యతే బహూని వర్ష సహస్రాణ్యన్త వదేవాస్య తద్భవతి.** **(బృహ - 3. అ - 8. బ్రా - 10. వా.)**

**పదార్థము:** హేగార్గి = ఓ గార్గీ, య: = ఎవ్వరైతే, ఏతదక్షరం = నాశరహితుడగు పరమేశ్వరుడిని, అవిదిత్వా = తెలుసుకొనక, బహూని వర్ష సహస్రాణి = అనేక వేల సంవత్సరములు, అస్మిల్లోకే = ఈ లోకమునందు, జుహోతి = హోమము చేయునో, యజతే = యజ్ఞము జేయునో, తపస్తప్యతే = తపస్సు చేయునో, అస్య = వీనికి, తత్ = ఆ ఫలము, అన్తవదేవ = నాశనముగలదిగానే, భవతి = అగుచున్నది.

**తాత్పర్యము:** "ఓ గార్గీ ! పరమేశ్వరుడు సృష్టికర్త, నాశరహితుడు, శాశ్వతుడు, అద్వితీయుడు అని మరియు ఆయనను సృష్టిలోని దేనిలోను పొందలేమని, ఆయనకు సాటిరాదగినది సృష్టిలో ఏదీ లేదని తెలుసుకోలేని మనిషి తన జీవితపర్యంతము ఈ లోకమునందు (భూమియందు లేదా బ్రతికి ఉన్నప్పుడు) హోమ, యాగ, తపస్సుల వంటివి ఏమి చేసినను శాశ్వతమైన, అమృతమయమైన మోక్షమును పొందలేడు".

**వ్యాఖ్యానము:** సృష్టికర్త అయిన పరమేశ్వరుని అద్వితీయత్వమును, ఏకత్వమును, గొప్పతనమును తెలుసుకోవటం ప్రతి మనిషి యొక్క విధియై ఉన్నది. ఆ విధంగా తెలుసుకోలేనివారు ఏమి చేసినా అది వారికి సత్-ఫలితాన్ని (అనగా మోక్ష ప్రాప్తి) ఇవ్వదు. పరమేశ్వరుడు నిరాకారుడని ఆయనకు రూపమును కల్పించరాదనే బ్రహ్మధర్మ నియమమును మనస్సునందు స్థిరపరుచుకున్న వారు వేదవిహితముగా ఈశ్వరుడిని ఉపాసించుదురు. భూమి

మీద మానవునికి కల్పించబడ్డ సౌకర్యములు, ఆశ్రయములు అన్నీ ఆయన దయ వలననే ఉన్నాయని, ప్రకృతి సమస్తము ఆయనకు లోబడే నడుచుకుంటున్నదని అర్థము చేసుకుందురు. పరమేశ్వరుడు నిత్యమైనవాడు, శాశ్వతుడు, దయామయుడు అని తెలుసుకున్న బ్రహ్మజ్ఞానులు పదునైన అంచు ఉన్న కత్తి వంటి బ్రహ్మజ్ఞానముతో అజ్ఞానపు చీకట్లను తొలగించుకొని స్వర్గమును పొందగలుగుతారు.

పరమేశ్వరుడి యొక్క గొప్పతనమును తెలుసుకోలేని వ్యక్తి ఏదో ఒకనాటికి నాశనమైపోయే, తాత్కాలికమైన వస్తు, విషయ, సంపదలయందు ఆసక్తిని పెంచుకొంటాడు. అతను బైటికి కనపడేలా ఆడంబరాలతో, ఆర్భాటంగా ఉపాసనా కార్యక్రమాలు నిర్వహించినా, వందలు, వేలమందిని పిలిచి యాగాది క్రతువులను నిర్వహించినా, రోజులు, నెలలు వాటి యందు సమయమును గడిపినా, లేక లోకమునందు పేరు కోసం తన యావదాస్తిని పంచిపెట్టినా, ఏమీ చేసినా కూడా అతనికి పరమేశ్వరునితో లేశమైనా సంబంధము ఏర్పడదు. అందువలన అతనికి శాశ్వతమయిన పుణ్యఫలము కలుగదు.

**4. మూలము (శ్లోకము:)**

**యోవా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాస్మాల్లోకాత్ ప్రైతిసకృపణః అథ య ఏతదక్షరం గార్గి విదిత్వా స్మాల్లోకాత్ ప్రైతి సబ్రాహ్మణః**

(బృహ - 3. అ - 8. బ్రా - 10. వా.)

**పదార్థము:** యః = ఎవ్వరైతే, ఏతత్ = ఈ అక్షరం = నాశరహితుని, అవిదిత్వా = తెలుసుకొనక, అస్మాత్ లోకాత్ = ఈ లోకమునుండి, ప్రైతి = తరలిపోవుచున్నాడో (మరణించుచున్నాడో), హేగార్గి = ఓ గార్గీ, సః = వాడు, కృపణః = దీనుడు, అథ = అనంతరము, యః = ఎవ్వరైతే, ఏతదక్షరం = ఈ నాశరహితుని, విదిత్వా = తెలిసికొని, హేగార్గి = ఓ గార్గీ, అస్మాత్ = ఈ, లోకాత్ = లోకమునుండి, ప్రైతి = తరలిపోవునో (మరణించునో), సః = అతడు, బ్రాహ్మణః = బ్రహ్మజ్ఞాని (ఇది ఒక కులము కాదని బ్రహ్మమును గురించిన జ్ఞానమును కలిగినవాడు బ్రహ్మజ్ఞాని అని ముందు చెప్పుకున్నాము.)

**తాత్పర్యము:** ఓ గార్గీ ! ఎవరైతే పరమేశ్వరుడు నాశరహితుడని, అద్వితీయుడని తెలిసికొనక తన దేహమును విడుచుచున్నాడో, మరణించుచున్నాడో అతడు అతిదీనుడు. అనగా ఎప్పటికీ పరమేశ్వరుని అనుగ్రహమును పొందలేక దారుణమైన లోకాలలో పడి దుర్భరశిక్షలను అనుభవించును. ఇక ఎవరైతే పరమేశ్వరుడి ఏకత్వమును, గొప్పతనమును మరియు బ్రహ్మధర్మమును తెలుసుకొని, ఆచరించుదురో వారు పరమేశ్వరుని అనుగ్రహమునకు పాత్రులగుదురు. వారే బ్రాహ్మణులు (బ్రహ్మజ్ఞానులు).

**వ్యాఖ్యానము:** భూమి మీద ఉన్న జీవులన్నింటిని పరిశీలిస్తే ఆలోచన, వివేచన అనే ఉత్తమ లక్షణం కలిగినది మనిషి మాత్రమే, అతడు బ్రహ్మజ్ఞానమునకు అధికారి. పరాత్పరుడగు ఈశ్వరుడిని, ఆయనచే విధించబడిన బ్రహ్మధర్మ నియమావళిని తెలుసుకొని, ఆచరించే అవకాశము మనిషికి ఇవ్వబడింది. అయితే ఇంతటి ఉన్నతమైన అవకాశమును పొంది కూడా, తన జన్మ యొక్క లక్ష్యము ఏమిటో, తన సృష్టికర్త ఎవరో, ఆయన గొప్పతనం ఎటువంటిదో తెలుసుకోవటానికి కనీసం ఆసక్తి చూపనివాడి కంటే నిర్భాగ్యుడు, దీనుడు ఎవడు ఉండగలడు అని ఈ శ్లోకము ద్వారా ఋషీశ్వరుడు ప్రశ్నిస్తున్నాడు, ఆవేదనను వ్యక్తం చేస్తున్నాడు.

అత్యంత ఉన్నతమైనవాడు, మోక్షప్రదాత అయిన పరమపిత పరమేశ్వరుడిని గురించి, ఆయన మహిమలను గురించి తెలుసుకున్నప్పుడు కలుగు ఆనందము అనిర్వచనీయము. కాని ప్రాపంచికమైన, నశ్వరమైన సౌఖ్యములు, ఆనందముల వెంటపడి మహోన్నతమైన బ్రహ్మానందాన్ని దూరము చేసుకున్న వారికంటే పేదవాడు, హీనుడు ఎవరూ ఉండరని, అతడు అతిదీనుడని, అతని జన్మ దుర్భరమయిన పశుజన్మతో సమానమని ఋషీశ్వరుడు ఉద్బోధిస్తున్నాడు.

ఇక పరమేశ్వరుని గొప్పతనమును గురించి జ్ఞానమును కలిగి, ఆయన అనుగ్రహమును పొందాలనే సంకల్పముతో బ్రహ్మధర్మ నియమావళిని ఆచరించు వారు శాశ్వతమైన, అమృతమయమైన మోక్షమును పొంది బ్రహ్మానందమును అనుభవించెదరు. అట్టి వారు మానవులలో శ్రేష్టులు, బ్రహ్మజ్ఞానులు అని, వారు తమ జన్మను సాఫల్యము నొందించుకొనెదరని ఈ మంత్రము ద్వారా ఋషీశ్వరుడు వివరించుచున్నాడు.

**వివరణ:** ఈ మంత్రము బ్రహ్మజ్ఞానము యొక్క ఆవశ్యకతను గూర్చి నొక్కి చెప్పుచున్నది. అమృతత్వము, శాశ్వతశాంతి మున్నగు సుస్థిర ఫలితములు బ్రహ్మజ్ఞానమువలననే గాని, యాగాదుల వలన ఎంతమాత్రమును కలుగజాలవని ఋషీశ్వరుడు ఇందు స్పష్టముగా చెప్పుచున్నారు.

కేవలము ఏదో ఒక ప్రత్యేక కులములో పుట్టినంత మాత్రమున బ్రహ్మజ్ఞానము సంపాదించలేమని, అది కేవలము పరమేశ్వరుని అనుగ్రహము వలన మాత్రమే లభించునని మహర్షి గారు ఎన్నో సార్లు నొక్కి చెప్పారు.

- సశేషం ✧

శ్రీ స్వామి దయానంద సరస్వతి వేదవేదాంగ పండితులు. ఆయన బాల్యమునందే తన జన్మను ఏ విధంగా సార్థకము చేసుకొనవలెను అనే విషయము గురించి పరిపరి విధములుగా ఆలోచిస్తూ ఉండేవారు. ఈ క్రమంలో ఆయన అనేక గ్రంథములను అధ్యయనం చేసి తుదకు వేదములే సత్యములని, మార్గదర్శకములని తెలుసుకొన్నారు. వేదములను అభ్యసించవలెననే అభిలాషతో ఎన్నో కష్టనష్టములకు ఓర్చి, ఎన్నో ప్రదేశములు సంచరించి వేదములు మరియు వేదాంగముల యందు చక్కటి పాండిత్యమును సొంతం చేసుకున్నారు. వేదాంగములకు చక్కటి వివరణను 16 భాగాలలో సమగ్రంగా రచించారు. ప్రజలలోని మూఢనమ్మకములను, వేదముల పట్ల, భగవంతుని పట్ల ఉన్న అపోహలను తొలగించుచు, వైదిక ధర్మమును, వేదములను బోధించుచు తన జీవన పర్యంతము అనేక ప్రాంతములలో సంచరించారు. ఈ క్రమములో ఆయన 60 కి పైగా పుస్తకాలను రచించారు. ఋగ్, యజుర్వేదములకు భాష్యభూమికలు రచించారు. ఆయన రచనలలో ప్రముఖమైన సత్యార్థప్రకాశములోని ఈ క్రింది వ్యాసంలో చాలా మంది స్వార్థముతో తప్పుడు బోధలను చేస్తూ, మనిషిని భగవంతునికి దూరము చేస్తున్న తీరును వివరించారు. మోక్షసాధనకు అవసరమైన సత్యభాషణ మరియు ఉత్తమ కర్మలను చేయు అవసరమును గురించి చెప్పకుండా వారి దృష్టిని తప్పుడు విషయముల వైపుకు మళ్ళించి, అమూల్యమైన మానవజన్మను వ్యర్థపరచుచున్నారని తెలిపారు. మోక్షమును పొందుటకు మరియు పాపములు క్షమించబడుటకు కేవలము కొన్ని నామజపములు చేస్తేచాలని, వేదములు చదువుట పాపమని చెప్పి ప్రజలను భయపెడుతున్నారని చెప్పారు. కొత్త కొత్త మతములను కల్పించి ధర్మాధర్మముల మధ్య తికమక పెడుతూ, సామాన్యులను మోసగించుచున్న తీరును చక్కగా వివరించారు.

# మూర్తిపూజ

**సత్యార్థ ప్రకాశము, ఏకాదశ సముల్లాసము**
**- స్వామి దయానంద సరస్వతి**

**గత సంచిక తరువాయి భాగం....**

శాహపురములో "రామసనేహి" అను పేరుతో ఒక కొత్త మతము ప్రారంభమయ్యెను (రామచరణుడు అను వ్యక్తి దీనిని ప్రారంభించెను). ఆ మతమువారు వేదోక్తధర్మములను అన్నింటిని మానివేసి "రామ రామ" అని పిలుచుటయే మంచిదని, అందే జ్ఞానము, ధ్యానము, ముక్తి ఇవన్నియు కలవని నమ్ముచున్నారు కాని ఆకలియైనపుడు రామనామములో నుండి రొట్టెకాని, శాకముకాని వచ్చుటలేదు. అట్టి భోజనపానాదులు మాత్రము గృహస్థుల ఇండ్లలోనే లభించును. ఇక వారుగూడ మూర్తిపూజను ధిక్కరించుచున్నారు. కాని తామే స్వయం విగ్రహరూపులై కూర్చున్నారు. వారు విశేషముగ స్త్రీల సహవాసమందే యుండుచున్నారు.

ఇక ఈ రామసనేహీలను వారి మతవిషయమును కొంత వ్రాయుదుము:-

రామచరణుడను పేరు గల ఒక సాధువుండెను. అతని మతము ముఖ్యముగా శాహపురములో - మేవాడ అను స్థానములో - వ్యాపించినది. ఆ మతస్థులు "రామ రామ" అనుటయే పరమ మంత్రమని, పరమసిద్ధాంతమని నమ్ముచున్నారు. వారి మత గ్రంథమొకటి కలదు. అందులో సంతదాసాదులు చెప్పిన వచనములు వ్రాయబడినవి. అందు ఈ క్రింది వచనము వ్రాయబడియున్నది:-

**భరమ రోగ తబ హీ మిట్యా, రట్యా, నిరంజన రాఇ।**
**తబ జమ కా కాగజ ఫట్యా, కట్యా కరమ తబ జాఇ॥**
**సాఖీ6॥ సుమరణ. 17॥**

బుద్ధిమంతులు ఆలోచించి చూడండి. రామరామ అని చెప్పుటవలననే అజ్ఞానము అను భ్రమకాని, పాపమునకు తగిన యమరాజు శాసనము కాని, చేసిన కర్మలు కాని ఎన్నటికైన దూరము కాగలవా? ఇట్లు దూరమగును అనుట సంభవమో? అసంభవమో? బుద్ధిమంతులు ఊహించి కనుగొనదగును. ఇది కేవలము మనుష్యులను పాపకూపములో పడవేసి, మానవజన్మను నష్టపరచుటయే అగును. వీరికి ముఖ్యగురువైన రామచరణుడేమి చెప్పుచున్నాడో గమనింపుడు:-

**మహమా నావ ప్రతాపకీ। సుణౌ సవరణ చిత లాఇ।**
**రామచరణ రసనా రటౌ। క్రమ సకల ఝడ జాఇ॥ 1 ॥**
**జిన జిన సుమర్యా నావ కూ। సో సబ ఉతర్యా పార।**
**రామచరణ జో వీసర్యా। సో హీ జమకే ద్వార॥ 2 ॥**
**రామవినా సబ ఝూఁట బతాయో । రామ భజత ఛూట్యా**
**సబ క్రమ్మా। చంద అరు సూర దేఇ పరకమ్మా ॥**
**రామ కహే తినకూ భై నాహీ।తీన లోకమే కీరతి గాహీ ॥**
**రామ రటత జమ జోర న లాగై రామ నామ లిఖి పథర**
**తరాఈ । భగతి హేతి ఔతార హీ ధరహీ॥**

**ఊంచనీచ కుల భేద విచార్తె। సోతో జనమ ఆపణో హార్తె।**
**సంతా కై కుల దీస్తె నాహీ। రామ రామ కహ రామ సమ్హాహీ॥**
**ఐసో కుణ జో కీరతి గావై।హరి హరి జన కౌ పారన పావై॥**
**రామసంతా కా అం న ఆవై। ఆప ఆపకీ బుద్ధి సమగావై॥**
**నామ ప్రతాపము॥**

**వీనిఖండనము**

మొదట రామచరణ ప్రభృతులు వ్రాసిన గ్రంథములను చూసిన అతడొక సరళస్వభావముకల గ్రామీణుడుగా ఉండెనని, అతడేమి చదివియుండలేదని తెలియవచ్చుచున్నది. లేనిచో అట్టి వృథాలాపములను ఎందుకు వ్రాసియుండును? రామ రామ అని పలుకుటవలన కర్మ విమోచనము కలుగుననుట వీరి భ్రమయే తప్ప మరియేమి కాదు. దీనివలన వీరు తమ జన్మలనే కాక ఇతరుల జన్మలను గూడ నష్టపరచుచున్నారు.

మృత్యువు భయమన్న చాల గొప్పది. రామ రామ అనిన రాజభటులు, దొంగలు దోపుడీగాండ్రు, పులులు, పాములు, తేళ్ళు, చివరకు దోమలు మున్నగువాని భయమైన ఎప్పుడును దూరమగుటలేదే. ఇష్టమైనట్లు రేయింబవళ్లు రామరామ అని ఎంత అరచిన ఏమియు గాదు కదా. చక్కెర చక్కెర అనుటచే నోరుతీపి కానట్లు సత్యభాషణాదులు, ఉత్తమ కర్మములు చేయక కేవలము రామ రామ అనుటవలన ఏమి కాదు. రామ రామ అనిన రాముడు వినడేని బ్రతికినన్నాళ్లు అరచినను వినడేలా? వినకున్న రెండవసారి రామ రామ అనుట వ్యర్థము. వీరు తమ పొట్ట నింపుకొనుటకు, ఇతరుల జన్మలను కూడా వ్యర్థము చేయుటకొరకు ఈ పాషండమతమును స్థాపించియున్నారు.

వీరి పేరు 'రామ స్నేహి' చేయుపని స్త్రీ సహవాసము. ఎక్కడ చూసిన అక్కడ స్త్రీలే చుట్టుముట్టి యుందురు. ఇట్టి పాషాండమతములు వ్యాపింపక పోయినచో ఈ ఆర్యావర్తమునకు ఈ దుర్దశ ఏల వాటిల్లియుండును? వీరు తమ శిష్యులకు ఎంగిలి తినిపింతురు. వీరికి స్త్రీలు సాగిలపడి నమస్కరింతురు. ఏకాంతమునందు స్త్రీలును, ఈ సాధువులును చేరి మంతనములాడుచుందురు.

ఇక వీరి మరియొక శాఖ మర్వాడిదేశము నందు గల "ఖేడాపా" గ్రామమున వెలువడినది. దానిచరిత్ర యేమనగా:- రామదాసు అను పేరుగలవాడు ఉండెను. అతడు మహా చాకచక్యము కలవాడు. అతనికి ఇద్దరు భార్యలుండిరి. అతడు చాలాదినములు 'ఔఘడ్' (ఒక తెగకు సంబంధించిన సాధువు) సాధువై కుక్కలతో కలసి తినుచుండెను. పిమ్మట వామమార్గీ, కూండా పంథీ, రామదేవుని కామడియాగా మారెను (రాజపుతానలో చర్మకారులు కాషాయ వస్త్రములను ధరించి, రామదేవాదుల శబ్దములను గీతములను చర్మకారులకు, ఇతరజాతుల వారలకు వినిపింతురు. వారు కామడియాలనబడుదురు. (సంశోధకులు)). అట్లే తన ఇరువురు భార్యలతో కూడి గీతములు పాడుచుండెను. ఇట్లు తిరుగుచూ తిరుగుచూ (జోధ్పూరు రాజ్యమునందున్న) సీథల్ అను గ్రామము చేరి అచ్చట గురువుగా నుండిన రామదాసుతో కలసి అతనికి రామదేవపంథమును ఉపదేశించి తనకు శిష్యునిగా చేసికొనెను. ఆ రామదాసు అనువాడు "ఖేడాపా" గ్రామములో తన వసతిని ఏర్పరచుకొనెను. ఇక ఇచ్చట ఈ మతము, అచ్చట శాహపురమున రామచరణుని మతము నడువసాగెను.

వాని చరిత్రకూడ ఇట్లు వినవచ్చినది:- అతడు జయపురములోని వైశ్యుడు, "దాంతడా" గ్రామములో అతడొక సాధువుతో కలసి వేషమును పూని ఆ సాధువును గురువుగా చేసికొని శాహపురమునకు వచ్చి అచ్చట తన స్థలమును ఏర్పరచుకొనెను. అమాయకులలో పాషండమతబీజము త్వరగా అంకురించి స్థిరముగా నాటుకొనును. అట్లే ఇది కూడా జరిగినది.

వీరందరూ పైన చెప్పిన రామచరణుని వచన ప్రమాణమును బట్టియే శిష్యులను చేసికొనుచున్నారు. బ్రాహ్మణులు మొదలుకొని అంత్యజులపర్యంతము వీరికి శిష్యులగుచున్నారు. ఇప్పటికి కూడా వీరు "కుండా" పంథులుగానే యున్నారు. ఏలయనగా వీరు మట్టికుండలలోనే తిండి తినుచున్నారు. సాధువుల ఎంగిలి కూడా తిందురు. ఈ సాధువులు వేదధర్మమునుండి, తల్లిదండ్రుల నుండి, సంసారిక వ్యవహారములనుండి జనులను మోసపుమాటలచేత తొలగించి తమ శిష్య కూటమిలో చేర్చుకొనుచున్నారు. ఇక రామనామమును మహా మంత్రమని నమ్ముచు దానినే "ఛుచ్ఛమ" (అనగా సూక్ష్మ) వేదమని కూడ చెప్పుదురు. రామరామ అనుటచే అనంత జన్మపాపములు వదలిపోవును అని, అట్లు అనని వారికి ముక్తి లభ్యము కాదని, శ్వాసప్రశ్వాసలతో ప్రాణాయామము చేయునప్పుడు 'రామ రామ' అని ఉచ్చరించుటను నేర్పువాడే సద్గురువు అని చెప్పుదురు. అట్టి సద్గురువును పరమేశ్వరుని కంటె అధికుడని భావించెదరు. అతని మూర్తినే ధ్యానించెదరు. సాధువుల పాదములు కడిగి, ఆ కడిగిన నీటిని త్రాగుదురు. గురువును వదలి శిష్యుడు దూరము పోవలసివచ్చినప్పుడల్లా గురువు గోళ్లను, అతని గడ్డములోని వెంద్రుకలను తీసికొని తన దగ్గర పెట్టుకొని వాని చరణామృతమును ప్రతిదినము త్రాగుదురు.

రామదాసు, హరరామదాసుల వచనములుగల పుస్తకములను వేదముకంటె అధికములని నమ్ముదురు. వాని చుట్టూ ప్రదక్షిణము చేసి ఎనిమిది దండప్రణామములు చేయుదురు. గురువు దగ్గర ఉన్నపుడు అతనికి దండ ప్రణామములు చేయుదురు. స్త్రీ పురుషులందరకు ఒకటిగా 'రామరామ' మంత్రమును ఉపదేశింతురు. నామస్మరణ వలననే శుభము కలుగునని నమ్ముదురు. వేదములను చదువుట వలన పాపము కలుగునని చెప్పుదురు. వీరి మతగ్రంథమున గల **సాక్షీ:-**

**పండతాఇ పానే పడీ। ఓ పూరబ లో పాప॥**
**రామ రామ సుమర్యాం బినా। రఇగ్యో రీతో ఆప ॥1॥**
**వేదపురాణ పఢే పఢ గీతా। రామ భజన బిన రహ గయే రీతా॥**

ఇట్టి పుస్తకములను రచించియున్నారు. స్త్రీ - పతికి సేవ చేయుట వలన పాపము కలుగునని, సాధువు - గురువుకు సేవచేయుట ధర్మమని చెప్పుదురు. వర్ణాశ్రమములు నమ్మరు. రామస్నేహి కానివాడు నీచుడని, ఛండాలుడని, రామస్నేహి అయినవాడు ఉత్తముడని అనుచున్నారు. ఈశ్వరుడు అవతారమెత్తడని అందురు కాని పైన ఉదహరించిన రామచరణుని వచనములలో వ్రాసినది ఏమనగా:-

**భగతి హేతి ఔతార హీ ధరహీ**

'భక్తి సలుపుటకు సంతుల హితముకొరకు మాత్రము అవతారమును కూడ నమ్ముచున్నారు.' ఇటువంటి వీరి బూటకములు అన్నియు ఆర్యావర్తదేశమునకు హానికరములే. కావున పైన తెలుపబడిన వాటి ద్వారా బుద్ధిమంతులు గ్రహింపగలరు.

ప్రశ్న:- గోకులీయ గోసాయిాల మతము మాత్రము మిగులమంచిదే కద! వారు ఐశ్వర్యమును ఎట్లు అనుభవించుచున్నారో చూడండి. ఈ ఐశ్వర్యము మహిమ లేనిదే ప్రాప్తించగలదా?

ఉత్తరము:- ఈ ఐశ్వర్యము గృహస్థులదేకాని గోసాయిాలది కాదు.

ప్రశ్న:- సరిసరి! అది గోసాయిాల ప్రతాపమువలన గలిగినదే! అట్లు కాకపోయిన మిగిలినవారికి అట్టి ఐశ్వర్యము లభించుటలేదు ఎందుకు?

ఉత్తరము:- ఇతరులు గూడ అదేప్రకారము మాయోపాయములను పన్నిన ఐశ్వర్యము లభించుటకు సందేహము ఏమున్నది? వీరికంటె అధికములైన టక్కులు పన్నిన అధిక ఐశ్వర్యవంతులు కూడా కావచ్చును.

ప్రశ్న:- ఔరా! ఇందు టక్కులేమికలవు? ఇది అంతయు గోలోకమహిమ కాదా?

ఉత్తరము:- ఇది గోలోకమహిమ కాదు; కాని గోసాయిాల మహిమయే. ఇది గోలోకమహిమయే అన్నచో గోలోకముగూడ ఇట్టిదే కావచ్చును గద!

ఈ మతము త్రిలింగదేశములో ప్రారంభమైనది. అదెట్లనగా లక్ష్మణ భట్ట అను ఒక తెలుగు బ్రాహ్మణుడు పెండ్లిచేసికొని, ఏ కారణమువలననో తల్లిదండ్రులను భార్యను వదలి కాశికి పోయి, అచట తనకు వివాహము కాలేదని అబద్ధమాడి సన్యాసమును స్వీకరించెను. దైవయోగమువలన అతని తల్లిదండ్రులకు, భార్యకు అతడు కాశిలో సన్యాసియైయున్నాడను వార్త తెలియగా, వారు ముగ్గురు కాశి చేరి అతనికి సన్యాసమిచ్చిన వానితో "ఇతనిని సన్యాసిగా ఎలా చేసితిరి. చూడుడు ఈ స్త్రీ ఇతని భార్య అని చూపిరి. అతని పత్నికూడా "నా పతిని నాతో పంపకున్న నాకు కూడా సన్యాసము ఇప్పించండి" అని అనెను. అప్పుడు లక్ష్మణ భట్టుని పిలిచి, "నీవు గొప్ప అసత్యవాదివి, సన్యాసమును త్యజించి మరల గృహస్థుడవుకమ్ము. ఏలయనగా, నీవు అబద్ధమాడి సన్యాసివైతివి" అని చెప్పగా అతడు సన్యాసమును వదలి వారలతో కలసి వెళ్ళెను.

చూడుడు! ఈ మతము మూలమే అబద్ధముతో, కపటముతో కూడి ఉన్నది. అనంతరము అతడు తెలుగు దేశమునకు వెళ్లెను. అచ్చటి వారెవ్వరు అతనిని కులములోకి తీసుకొనక భ్రష్టుని చేసిరి. అప్పుడు అతడు దేశమును వదలి సంచారము చేయుచు కాశికి సమీపమున ఉన్న "చరణాగడ్"కు చేరుకొనెను. సమీపమున ఉన్న చంపకము అను అరణ్యములో భార్యతో కలిసి తిరుగుటకు వెళ్ళుచుండేవాడు. ఒకనాడెవరో ఒక బాలకుడిని అరణ్యములో వదలి పెట్టి "ఏ మృగమైన వానిని తత్క్షణమే చంపి తినకుండా ఉండుటకు నలుదిక్కుల కొంత దూరదూరములో కర్రలతో మంటపెట్టి వానిని విడిచిపోయి ఉండుటను లక్ష్మణ భట్టు, అతని భార్య చూసి, ఆ శిశువును తీసికొని పుత్రునిగా చేసికొనిరి. పిమ్మట కాశికి పోయి అచ్చట నివసించిరి. ఆ పిల్లవాడు పెద్దవాడయ్యెను. వాని తల్లిదండ్రులు ఇరువురు గతించిరి. అతడు బాల్యము నుండి యువకుడగు నంతవరకు కొంత చదువగలిగెను. కాని అనంతరము ఒకానొక విష్ణుస్వామి మందిరమునకు పోయి అచ్చట శిష్యుడై యుండెను. ఏ కారణముననో వారితో పడక ఆ స్థలమును వదలి మరల కాశికి వచ్చి సన్యాసము పుచ్చుకొనెను. ఇక ఇటులే జాతి బహిష్కృతుడైన బ్రాహ్మణుడు ఒకడు కాశిలో ఉండెను. అతనికి ఒక యువతియైన కుమార్తెయుండెను. అతడీ సన్యాసితో 'నీవు సన్యాసమును

వదలి నా కుమార్తెను వివాహము చేసుకొమ్మనగా అతడు అంగీకరించి వివాహము చేసుకొనెను. తండ్రి చేసిన లీలయే పుత్రుడు కూడా చేసెను. ఇక అతడు తన భార్యను వెంటబెట్టుకొని, తాను ముందు శిష్యుడై యుండిన విష్ణుస్వామి మందిరమునకు పోయెను. వివాహము చేసుకొన్న కారణమున వానిని అచ్చటినుండి వెడల గొట్టిరి.

అతడు అక్కడ నుండి విద్య ఏమాత్రము వ్యాపించని, మూఢత్వమునకు నిలయమైన వ్రజదేశమునకు పోయి, అచ్చట తన ప్రపంచమును వ్యాపింప జేసుకొనెను. శ్రీకృష్ణుడు నాకు దర్శనమిచ్చినాడు, "గోలోకమునుండి దైవీజీవములు మర్త్యలోకమునకు వచ్చిరి. వానిని బ్రహ్మ సంబంధాదుల వలన పవిత్రముచేసి గోలోకమునకు పంపుము" అని నాతో చెప్పినాడు. ఇటువంటి ప్రలోభనము కలుగజేయు మాటలు మూర్ఖులకు వినిపించి కొంతమందిని (ఎనుబది నలుగురను) వైష్ణవులుగా చేసెను.

- సశేషం ✧

---

వీరేశలింగం అనగానే వితంతు పునర్వివాహాలు ప్రధానంగా గుర్తొస్తాయి. కాని సమాజంలో పేరుకుపోయిన ప్రతి చెడును ఆయన చీల్చిచెండాడారు. ఆచారాలు, శాస్త్రాల పేరిట సాగిన బూటకాలను పటాపంచలు చేశారు. పెద్దమనుషుల అల్పబుద్ధులను బదాబదలు చేశారు. ఆనాటికి అది గొప్ప సాహసమే. ఈ నాటికి కూడా వాస్తు పేరిట, శకునాల పేరిట సాగే తతంగాలను చూస్తూనే ఉన్న మనం వీరేశలింగం అన్నేళ్ళ కిందటే వాటిని వినోదాత్మకంగా, విశ్లేషణాత్మకంగా చెప్పిన తీరుకు విస్తుపోకుండా ఉండలేం. ఆయన రచించిన "హాస్య సంజీవని" అనే పుస్తకములో నుంచి 'బహుభార్యత్వము' అనే రచనను యధాతథముగా ఈ సంచిక యందు ప్రచురించుచున్నాము.

## బహు భార్యత్వము

- శ్రీ కందుకూరి వీరేశలింగం

**(తిమ్మ జగపతి మహారాజులు గారును, మంత్రి యుగంధరుడు గారును, శాలకమహారాజు గారును ప్రవేశించుచున్నారు.)**

యుగం-- శాలక మహారాజుగారూ! మీ బావగారు బహు భూతదయాళుత్వము గలవారు సుమండీ?

శాల-- అందుకు సందేహమేమి? చెవులు ఒక్కమాటుగా కోస్తే నొప్పి ఎత్తుతుందని నిత్యమూ కాస్తకాస్త చొప్పున దగ్గర వుండి మన వేటకుక్క చెవులు ఆరు నెలలు కోయించినారు.

తిమ్మ-- మనం అలాగు చేసినా, అది చెడ అరిచేదేమండీ? దాని ఏడుపు చేత నాకు రాత్రి కూడా నిద్రపట్టేదే కాదు.

శాల-- అది వట్టి కృతఘ్నపు కుక్క దేవరవారు చెవులంత మెల్లగా కోయించినందుకు దానికి మీయందెంత విశ్వాస ముండవలసినది? కుక్కకు విశ్వాసం ఉంటుందంటారు గాని దాని వద్ద నాకు లేశమూ కనపడలేదు. మీది మిక్కిలి ఇల్లూ వాకిలీ ఎగిరిపోయేటట్టు రాత్రీ పగలూ చెడ అరచి మిమ్మల్ని చెడ అల్లరి పెట్టింది. అది రాజాస్థానంలో ఉండతగ్గదికాదు. అందుచేతనే అది చెవులు పుచ్చి పురుగులుపడి మరీ చచ్చింది.

తిమ్మ-- బావగారూ! మీకు లోపలయేమైనా పని ఉన్నది కాబోలునే ఒక్కసారి విజయం చెయ్యరా?

శాల-- నాకు లోపల పనిలేదు. ఇక్కడనే పని ఉన్నది. మీ మంత్రిగారూ మీరూ చేస్తూ ఉన్న ఆలోచనంతా నాకు తెలిసే వచ్చినాను. నేను ఉంటే మీకడ్డం యేమిటి? మీకు నేను కూడా సహాయం చేస్తాను. మాట్లాడుకోండి.

తిమ్మ-- అలాగా? తమరు కూడా మాలో చేరినవారేనా? మీ చెల్లెలిగారి మూలంగా మీకు ఇష్టం ఉండదేమో అనుకున్నాము.

శాల-- కొత్త చెల్లెళ్లు వస్తూ ఉంటే నాకు మాత్రం ఎందుకు ఇష్టం లేకపోతుంది? ఒక్కొక్క చెల్లెలు వచ్చినకొద్దీ అన్నయ్యా అని పిలిచేవారు ఎక్కువై నాకూ సంతోషంగానే ఉంటుంది.

తిమ్మ-- ఇప్పుడు వచ్చే చెల్లెలు ఒకవేళ మీ కంటపడదేమో? అప్పుడు మీ కోరిక విఫలం అవుతుందే.

శాల-- ఓహో! మీ భూత దయమాట మరిచిపోయినానే. మా కొత్త చెల్లెలిగారిని కూడా ఇల్లంతా తిరిగి అలసిపోకుండానూ, సూర్యుడి ముఖం చూచి ఎండలో జడుసుకొకుండానూ, గడిదాటి ఇవతలకు రాకుండా సుఖపెడుతారు కాబోలును. ఈ ఉన్న భార్యలు చాలక మీకు ఇప్పుడు మళ్లీ వివాహం ఎందుకో తెలియక అడుగుతాను సెలవిస్తారా?

యుగం-- మీరిలాగు ప్రశ్న వేయకూడదు. మహారాజులకు ఎంతమంది భార్యలు ఉండినా ఉండవచ్చును. శ్రీకృష్ణమూర్తి వారికి పదహారువేల గోపికా స్త్రీలూ యెనమందుగురు పట్టపు దేవులూ ఉన్న మాట మీరు ఎరగరా? సమస్తమూ తెలిసినవారు పామరుల వలె మీరూ అలాగే సెలవిస్తారేమి? మన ఆస్థానంలోని పండితులూ జ్యోతిష్కులూ బ్రాహ్మణులూ అందరూ ఏకవాక్యంగా వివాహం కావలసిందనే సెలవిస్తూ ఉన్నారు. బ్రాహ్మణ వాక్యం పూరికేపోదు.

శాల-- మీరు చెప్పడానికేమి? బిడ్డలు లేక పోయినా రాజుగారికి వివాహాల మీద వివాహాలు అవుతూ ఉంటే మీకు పదివరహాల సొమ్ము దొరుకుతూ ఉంటుంది. కాబట్టి

మంత్రులూ బ్రాహ్మణులూ ఎప్పుడూ నిత్య కళ్యాణమూ పచ్చతోరణమూ కోరుతూ ఉంటారు. అది లేకపోతే మీకు ఏమీ లేదు. బ్రాహ్మణవాక్యం అమోఘంగా అవుతుందని నాకూ తెలుసును. తెలిసే మళ్లీ ఈ వెర్రిలో పడుతూ ఉన్నాను. మీరు సిద్ధ సంకల్పులు మీరు సంకల్పించుకొన్న తరువాత బ్రాహ్మణ వాక్యానికైనా తిరుగు ఉంటుందిగాని మీ సంకల్పానికి తిరుగు ఉండదు.

యుగం-- ఇప్పుడు మహారాజుగారికి ఉన్న వారల్లా ఇద్దరు మహాదేవులేనా అంతకంటే ఎక్కువ ఉన్నారా? వంశం నిలవడానికి వారిలో ఒక్కరికైనా సంతానం లేదుకదా? జాతకం చూచిన జ్యోతిష్కులందరూ ఈ యేడు రాజుగారికి తప్పకుండా కళ్యాణ యోగం ఉన్నదని సెలవిస్తూ ఉన్నారు. దైవసంకల్పం తప్పిపోదు.

శాల-- జాతకాలూ గ్రహాలూ జ్యోతిష్కుల చేతుల్లో ఉన్నవి. జ్యోతిష్కులు మీ చేతిలో ఉన్నారు. ఒక్క కళ్యాణం కాదు. చేసుకునేవాడు వెర్రివాడైతే ఎన్ని కళ్యాణాలైనా అవుతవి. బావగారి వరునగనుక నేను వరియాచకానికి అంటూవున్నాను సుమండీ. ఈ సంతానం లేనిలోపము మహారాజులగారిదో మహారాణులగారిదో ఎవరు నిర్ణయించినారు? ఒకవేళ మహారాజులగారిదైనా ఫర్వాలేదు. వచ్చే ఆవిడ పతివ్రతా శిరోమణి అయితే, ఆమె పతివ్రతా మహత్యం వల్లనైనా సంతానం కలుగవచ్చును.

తిమ్మ-- బావగారూ! హాస్యంపేరుపెట్టి నన్ను అంతమాట అనడం రాచకులంలో మీకు భావ్యమేనా?

శాల-- అయ్యయ్యో! పెద్దల్ని మిమ్మల్ని అలా అనకూడదు. మీ శూరత్వం ఎరగక అన్నాను. క్షమించండి. మీరు విన్నారో లేదో కాని ఆడ మళయాళం అని ఎక్కడనో ఉన్నదట! అక్కడంతా ఆడవాళ్ల అధికారం. ఆడవాళ్లు ఉద్యోగాలు చేస్తూ ఉంటే మగవాళ్లు ఇంట్లో వంటచేసి పెడుతూ ఉంటారట. అక్కడ మొగవాళ్లకు ఎక్కడలేని ఘోషా ఉన్నదట! ఆ దేశంలో మహారాణీకి సంతానం లేకపోతే ఖయిదీలలాగు కొట్టు ఒక్కంటికి ఒక్కొక్కడు ఉండేలాగున యేటా యేటా ఒక్కొక్క మహారాజును పెండ్లాడి మహాఘోషాలో ఉంచుతుందట! ఆడమళయాళం అంటే దక్షిణాన్ని మనవాళ్లు చూచే ఈ మళయాళం కాదు సుమండీ?

తిమ్మ-- ఆసి దానిని య్యనూ! ఆడముండ మహారాజునే అంతబాధ పెడుతుందండీ? అక్కడ బిడ్డలు ఆడవాళ్లకే పుడతారా? మగవాళ్లకు పుడతారా?

శాల-- ఆడవాళ్లకే పుడతారట కాని పెంచడమూ పాలు పోయడమూ అంతా మగవాళ్లు చెయ్యవలెను. అంత:పురంలో రాణీగారి భర్తలయిన మహారాజులనందరినీ తలా ఒక కొట్లోనూ పెట్టి తాళం వేసి ఇవతలకు రాకుండా గుమ్మాల వద్ద మగ నౌకర్లను కావలి ఉంచుతారు. వీధిలో వెళ్లే ఆడవాళ్లు కనపడిపోతారని ఈ మహారాజులు ఉండే చీకటి గదులకు కిటికీలు కూడా పెట్టించరు. ఆ మహారాజులను కలలోను మేడలమీదికి ఎక్కనియ్యరు. ఈ ప్రకారంగా ఒక్కొక్క మహారాణి భర్తలని పేరు చెప్పి నాలుగేసి వందలనూ అయిదేసి వందలనూ చక్కని మగవాళ్లను ఖయిదులో ఉంచుతుంది. ఈ ఘోషా చూచి మీరు ఆశ్చర్యపడుతూ ఉన్నారుగాని మనదేశంలో ఆడవాళ్లను మనం ఇలాగే ఘోషాలో ఉంచడం లేదూ? ఇక్కడ మీ రాణీలకు సంభవించిన శిక్షే అక్కడ రాజులకు సంభవించినది. ఇందులో ఆశ్చర్యం యేమి ఉన్నది? అధికార బలమూ, మరొకటా? అధికారం ఉంటే ఎవరు మానుతారు? బావగారూ! మీకు ఉన్న అధికారం రాణీగార్లకుండి మీరు వాళ్లకు దాసులుకండి. రేపీపాటికి సంతానం లేదనే హేతువుచేత వీరి వంటి మంత్రిగార్ల ఆలోచన ప్రకారం మీలాగే వొక్కొక్కళ్లు యెనమండుగురేసి భర్తలను కట్టుకోవడానికి ప్రయత్నం చేస్తారో లేదో చూతాము.

తిమ్మ-- మంత్రిగారూ! ఇదివరదాకా యేమో అనుకున్నాను. బావగారు నన్నే ఆక్షేపణ చేస్తూ ఉన్నారు. నాకు ఇక పెళ్లీ వద్దు యేమీ వద్దు. మా రాజకులంలో ఉండే పౌరుషమునూ అభిమానమునూ వీరు ఆలోచించకుండా మాట్లాడుతున్నారు.

శాల-- అయ్యో! పౌరుషం వచ్చి రాజుగారు పెళ్లి మానివేసినారు. యేమిబుద్ధి? శిక్షార్హురాలైన ఒక్క రాచకూతురికి పెళ్లిలేక పోవడం మూలంగా కారాగృహవాస శిక్ష తప్పిపోయింది. అయ్యో జ్యోతిష్కులారా! గ్రహాలలారా! రాజుగారి పౌరుషం మూలంగా మీ శాస్త్రాలూ మీ గతులు కూడా తప్పిపోతూ ఉన్నవిగదా?

తిమ్మ-- మాకు రోషం వస్తూ ఉన్నది. ఫిరంగీకత్తి తీసుకుని రావయ్యా ! మా పౌరుషం కనపరుస్తాను.

మంత్రి-- చిత్తము. (అని లేచుచున్నాడు.)

శాల-- నన్ను పొడుస్తారేమో! నేను పారిపోతాను. (అని పారిపోవుచున్నాడు.)

తిమ్మ-- మంత్రి గారూ ! మీకు కత్తి కనపడదేమో! కనపడితే ఒక్కపోటుతో బావగారి ప్రాణాలు పుచ్చుకుని మేము పొడుచుకుందుము సుమా?

మంత్రి-- యేలినవారి సెలవైతే మరొక కత్తి తీసుకొస్తాను.

తిమ్మ-- సామాన్యపు కత్తితో పొడుచుకోవడం పౌరుషం కాదు. పొడచుకుంటే వజ్రాలు చెక్కిన మన కత్తితోనే

పొడచుకోవలెను. అది ఎక్కడ పెట్టినానో మరిచిపోయినాను గదా? అది ఎంత వెతికినా కనపడదు.

మంత్రి-- అవును కనపడదండి.

తిమ్మ-- అలాగయితే మా పౌరుషం లోకానికి వెల్లడిచెయ్యడానికి అవకాశం తప్పిపోయింది.

మంత్రి-- అవును తప్పిపోయిందండి.

తిమ్మ-- ఇటువంటి అవకాశం మళ్లీ ఎప్పుడూ రాదు.

మంత్రి-- అవును రాదండి.

తిమ్మ-- మాకు ఇప్పుడు ఆలోచన యేమీ తోచకుండా ఉన్నది.

మంత్రి-- అవును నాకూ తోచకుండా ఉన్నదండి.

తిమ్మ-- ఒంటి మీద ఒక్కపోటు పడకుండా మన శూరత్వమూ, సాహసమూ లోకానికి వెల్లడి కావలెను.

మంత్రి-- అవును వెల్లడి కావలెనండి.

తిమ్మ-- అలాగయితే ఇప్పుడు మీరు తిన్నగా మా భావగారి దగ్గరకు పరుగెత్తుకుని వెళ్లి మీరు బతిమాలుకుంటేనే తప్ప రాజుగారు పొడుచుకుంటారని చెప్పి తక్షణం తీసుకుని రావలెను.

మంత్రి-- తప్పకుండా తీసుకుని వస్తానండి.

తిమ్మ-- మీరు అభయ హస్తం ఇస్తే లోపలి నుంచి కత్తితీసుకుని వచ్చి పొడుచుకోవడానికి సిద్ధంగా ఉన్నట్టుంటాను.

మంత్రి-- మీరలా ఉండవచ్చును.

తిమ్మ-- కత్తి ఈ గదిలోనే ఉంది. మీరు బావగారిని తప్పకుండా తీసుకుని వస్తారుగదా?

మంత్రి-- తప్పకుండా తీసుకుని వస్తాను.

తిమ్మ-- ముఖ్యంగా?

మంత్రి-- ముఖ్యంగా తీసుకొస్తాను.

తిమ్మ-- అవశ్యంగా?

మంత్రి-- అవశ్యంగా.

తిమ్మ-- అలాగయితే బావగారు చేయి పట్టుకునేలోగా గుండెల మీద ఒక్కపోటు పొడుచుకుంటాను. పోటుతగలకుండా ఉండడానికి కనపడకుండా అంగీలో ఇనుపరేకు అమర్చుకుంటూ మా పనిమీద మేము ఉంటాము. మీరు మీ పనిమీద పొండి.

మంత్రి-- చిత్తము.

(అని ఇద్దరునూ చెరొక త్రోవకు పోవుచున్నారు.) ✦

---

# శ్రీ దయానంద సరస్వతి

**- సిలువేరు సుదర్శన్**

ఆర్య జీవనశిల్పి శ్రీ దయానంద సరస్వతి (ఫిబ్రవరి 12) 193 వ జయంతి సందర్భంగా అందరికీ శుభాభినందనలు.

“ధీయతే ధారయతే ఇతి ధర్మ:”. ధర్మము అంటే, ఎల్లరు విధిగా పాటించవలసినది అని అర్థము. భారతదేశంలో ఎందరో మహానుభావులు పుట్టి శతాబ్దాల తరబడి ఈ ధర్మ సందేశాన్ని ప్రబోధిస్తున్నారు. ధర్మప్రబోధమే జీవన లక్ష్యమైన జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు అవతరించిన తరువాత రెండువేల సంవత్సరాలకు మరో మహానుభావుడు స్వామి దయానంద సరస్వతి జన్మించారు. ఆయన భారతదేశంలో ధర్మస్థాపనకు ఎంతో కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి, ఆర్యసమాజ స్థాపకులు, స్ఫురద్రూపులు, భగవంతుడు పంపిన గొప్ప యోధులు.

దయానందుడు మానవులను, సంస్థలను తీర్చిదిద్దిన మహా శిల్పి. తన మాతృభూమిని ధర్మ సందేశాన్ని చాటి చెప్పే మహోన్నత దేశంగా నిర్మించారు. తాను నమ్మిన లక్ష్యాల కోసం అవిశ్రాంత పోరాటం సాగించారు. కొందరు దుష్టులు స్వామీజీని అనేక సార్లు విషం పెట్టి చంపాలని చూశారు. ప్రగతిని, సంస్కరణలను వ్యతిరేకించే మరి కొందరు కత్తులతో, లాఠీలతో, రాళ్ళతో హింసించారు, విషనాగును వేశారు, అవహేళన చేసారు, అయినా మొక్కవోని ధైర్యంతో తాను నమ్మిన ధర్మపథంలో పురోగమించారు.

స్వామీజీ అసాధారణ శక్తి సంపన్నులు. ఆగ్రా నుండి మధుర వరకు 39 మైళ్ళదూరాన్ని మూడు గంటలలో నడువగల సమర్థులు. ఆయనకు రెండు గుర్రాల బండిని అవలీలగా ఆపగల శక్తిసామర్థ్యాలు ఉన్నాయి. మల్లయోధులు ఆయనతో పోరాడి పరాజయం పాలయ్యారు. అడవులలో పులులు, ఎలుగుబంట్లవంటి క్రూరమృగాలకు ఎదురొడ్డి నిలిచి పారద్రోలారు.

ఒకరోజు గంగానది ఒడ్డున స్వామీజీ ధ్యానముద్రలో కూర్చొని ఉండగా ఇద్దరు దుండగులు దొంగచాటుగా వచ్చి ఆయనను నదిలో పడవేయాలనే దురుద్దేశంతో ఎత్తి పట్టుకోగా స్వామీజీ ధ్యానావస్థ నుండి చేతనులై ఆ దుండగుల దుశ్చర్యను గమనించారు. ఆ దుండగులను తన భుజాల క్రింద అదిమిపట్టి నదీ ప్రవాహంలోకి దూకారు. కానీ నీటిలో ఊపిరాడక చనిపోతారని దయతలచి వారిని వదిలి పెట్టారు.

వారు ఈదుకొంటూ ఒడ్డుకు చేరిపోయారు.

ఇంగ్లాండు తత్త్వవేత్త హూమిల్టన్ మహాశయుడు ఇలా అన్నారు. "ఈ ప్రపంచంలో మానవ జన్మకంటే ఉత్కృష్టమైంది మరేదీలేదు. మానవుడిలో బుద్ధి అనే గొప్ప లక్షణం ఉంది. భారతీయులలో మానవుడు గర్వించదగిన ఉన్నత బుద్ధి భావనలు ఉన్నాయి". ప్రాపంచిక విషయాలతో సతమతం అయ్యే ఇంద్రియాలకు, దివ్యమైన ఆత్మకు మధ్యస్థమైనది బుద్ధి.

ఆనాడు మూఢనమ్మకాలు, అజ్ఞానం, బ్రిటిషు పాలకుల నియంతృత్వం, ప్రజల దుర్భర దారిద్ర్యం, ఐకమత్య రాహిత్యం, మనోబలం లేకపోవడం వంటి దయనీయ పరిస్థితులు దయానందుని మనస్సును కలవరపరిచాయి. ఇందుకు దయానందుడు ఎంతో ప్రతిస్పందించారు. ఇలా ఆలోచించారు. "ఈ ప్రపంచం అజ్ఞానం, మూఢ నమ్మకాల శృంఖలాలతో కట్టుబడి ఉన్నది. ఈ శృంఖలాలను ఛేదించడానికి నేడు అవిరామంగా కృషి సల్పాలి, నా ఒక్కని ముక్తిని గురించే కాదు, బలహీనులు, నిరుపేదలు, కష్టాలలో మగ్గుతున్న లక్షలాది ప్రజల విముక్తి కోసం నేను ప్రయత్నించాలి. ఈ లక్ష్యసాధనలో నేను దేనికి వెనుకాడను. అసహాయ ప్రజలకు విముక్తి సిద్ధించినపుడే నాకు విముక్తి". స్వామి దయానందులు ఆ సంకల్పానికే జీవితం అంకితం చేసిన నిస్వార్థ కార్యశీలి. ఆయన వేదాలను ఉద్ధరించి వాటికి నిజమైన అర్థాలు చెప్పారు. ప్రతి మనిషి వేదాలను చదవడానికి, వినడానికి అర్హుడని ప్రోత్సహించారు. మనుషులను మోక్షానికి దూరంచేసే విగ్రహారాధనలాంటి ఎన్నో దురాచారాలను రూపుమాపడానికి అహర్నిశలు పోరాడారు.

స్వామి దయానందసరస్వతి సామాజిక అసమానతలను తొలగించుట కొరకు, ప్రజలను బానిసత్వము నుండి విముక్తులను చేయుట కొరకు ఎంతో కృషిచేసారు. పాశ్చాత్య సామాజికవేత్త కార్ల్‌మార్క్స్, దయానందులు సమకాలీకులు. 1824 ఫిబ్రవరి 12 వ తేదీన జన్మించారు. అంటే కార్ల్‌మార్క్స్ ప్రభవించిన ఆరు సంవత్సరాల తర్వాత స్వామీజీ జన్మించారు. మార్క్స్ మహాశయుడు 1883 మార్చి 14వ తేదిన పరమ పదించారు. మార్క్స్ పరమపదించిన 7 నెలల తర్వాత అంటే 1883 అక్టోబర్ 30వ తేదీన స్వామి దయానందులు స్వర్గస్తులైనారు. ఇద్దరూ నిస్వార్థపరులైన ఆదర్శ పురుషులే.

మార్క్స్, ఏంజిల్స్ రచించిన కమ్యూనిస్టు మానిఫెస్టో 1948లో ఆనాటి సామాజిక పరిస్థితులకు దర్పణం పట్టింది. "ప్రపంచ దేశాల్లోని కార్మికులారా ఏకంకండి" అని ఉద్ఘాటించింది. కాగా స్వామి దయానందుడు రచించిన సత్యార్థ ప్రకాశము 1870 వ దశాబ్దంలో ప్రచురితమైంది. 'కృణ్వంతో విశ్వమార్యం" అనేది స్వామీజి నినాదం. ఇది ఈ ప్రపంచాన్ని ఆదర్శవంతులు, ఔదార్యవంతులకు నిలయంగా తీర్చి దిద్దింది. వీరిద్దరి దృక్పధాలు విశ్వజనీనమైనవి.

వర్గరహిత సమాజ నిర్మాణానికి సాగించిన పోరాటంలో మార్క్స్, అతని అనుచరులు శ్రామిక ఆధిపత్యం కోసం ఎంతగానో శ్రమించారు. అయితే వారు ఊహించిన ఆదర్శవ్యవస్థ సాధించలేకపోయారు. ఈనాడు రష్యా ముక్కలు చెక్కలై, కమ్యూనిజం సమాధి అయింది.

స్వామి దయానంద ఉత్తమ సమాజ వ్యవస్థ స్థాపన కోసం ఇలా కలలు కన్నారు. ఆ సమాజవ్యవస్థ ప్రతిభ, యోగ్యతల ఆధారంగా ప్రభుత్వం ప్రజల విధ్యుక్త ధర్మాలను నిర్ణయించేదిగా ఉండాలి. కుల, మత వర్గ ప్రసక్తికి తావుండరాదు. దోపిడి స్థానములో త్యాగబుద్ధి విలసిల్లాలి. వ్యక్తి స్వేచ్ఛకు పట్టం కట్టాలి. నైతిక విలువలకే గౌరవాదరణలు ఉండాలి. శ్రేయోదృక్పథం అలవర్చుకోవాలి.

స్వామీజీ ప్రజాస్వామ్యవాది. అజ్ఞానం, నిరక్షరాస్యతకు తావులేని నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని అభిప్రాయపడ్డారు. మతాధిపతుల వ్యవస్థను గట్టిగా నిరసించారు. కమ్యూనిస్టు మానిఫెస్టోను ప్రకటించిన ఏడు దశాబ్దాల తర్వాత కమ్యూనిజం అధికారంలోకి వచ్చింది. అయితే అది అధికారంలోకి వచ్చిన 7 దశాబ్దాల తర్వాత కుప్పకూలిపోయింది. స్వామి దయానంద ఆర్య సమాజ్‌ను స్థాపించిన 142 సంవత్సరాల తర్వాత కూడా ఆయన తలపెట్టిన సామాజిక వ్యవస్థ అనుసరణీయంగానే ఉంది. ఆర్య సమాజ్ రాజకీయంగా ఎటువంటి లబ్ది పొందలేదు. అయితే ఆర్య సమాజ్ సిద్ధాంతాలు మాత్రం ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందాయి.

ఆర్య సమాజ్ రాజకీయ అధికారాలకోసం ప్రాకులాడలేదు. స్వాతంత్ర్యపోరాటంలో ఆర్య సమాజీయులు చేసిన త్యాగాలు ప్రశంసనీయమైనవి. వాస్తవం ఏమిటంటే బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా ఆర్యసమాజ్ స్వాతంత్ర్య ఉద్యమాన్ని దృఢతరం చేసింది. మనకు స్వాతంత్ర్యం సిద్ధించటానికి ఆర్య సమాజీయుల త్యాగాలు కూడా కారణమే. ఆర్యసమాజ్ రాజకీయ అధికారాలకు దూరంగా ఉండి మాతృ భూమి సంరక్షణ కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించింది.

మార్క్స్‌లాగా కాకుండ స్వామి దయానందులు

భగవంతునియందు నమ్మకము గలవారు. ఆయన తుదిశ్వాస వదిలేటప్పుడు కూడా భగవన్నామ స్మరణం మరువలేదు, భగవంతుని స్తుతిస్తూనే కన్నుమూశారు. మన ప్రాచీన ఋషులు, సంభాషించినట్లు భగవంతుడే ప్రేరకుడని, మానవులు నిమిత్త మాత్రులని, ఈ చరాచర సృష్టి పరమాత్మ రచన అని స్వామీజీ ప్రకటించారు.

వ్యాధులను నయం చేయడానికి, మనసును అదుపులో ఉంచుకోవడానికి యోగాభ్యాసం అవసరమని యోగిపుంగవులైన స్వామీజీ అభిప్రాయపడ్డారు.

వైదిక ధర్మమే పరమోత్కృష్టమైన ధర్మమని ఆయన అభిప్రాయం, ధర్మపథంలో నడుస్తూ, మానవతా విలువలతో ధర్మ సందేశాన్ని చాటాలనే అభిప్రాయంతో ఆయన వైదిక ధర్మాన్ని పునరుద్ధరించారు. ఆయన ఏ మతాన్ని కాని, మత ప్రవక్తను కాని కించపరచలేదు. భగవంతుని పట్ల విశ్వాసం, ఆరాధనకు సంబంధించి ఏకాభిప్రాయాన్ని సాధించడం కోసం ప్రపంచంలోని అన్ని ప్రధాన మతాల ప్రతినిధులతో ఒక సదస్సును ఆయన ఏర్పాటు చేయడంకోసం ఆయన చేసిన ప్రయత్నాలు మరువలేనివి. ✦

---

## బ్రహ్మధర్మ కవయిత్రి - శ్రీమతి పంతగడ శేషమ్మ

**- గణేష్ శంకర్**

బ్రాహ్మధర్మం ఆమె జీవిత విధానం. బ్రాహ్మధర్మం ఆమె జీవనవేదం. "సువిశాలమిదం విశ్వం పవిత్రం బ్రహ్మమందిరం" అని జీవితాంతం విశ్వసించి, నిశ్వసించిన యశస్వి, ధీశాలి, బహుముఖ ప్రజ్ఞాశాలి బ్రహ్మసమాజ కవయిత్రి పంతగడ శేషమ్మగారు. గత 60 సంవత్సరాలుగా ఆంధ్ర బ్రహ్మసమాజముతో మమేకమై జీవించిన ధన్య జీవి శేషమ్మగారు.

శ్రీమతి శేషమ్మగారు తూర్పు గోదావరి జిల్లాలో 1924 సం॥లో మధురపూడి గ్రామంలో జన్మించారు. శ్రీ తారకంగారి ప్రోత్సాహంతో కాకినాడ అనాథ శరణాలయంలో చేరి అక్కడ హైస్కూల్ విద్య ఇంటర్ పూర్తి చేశారు. అక్కడ మహాకవి దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి, ధర్మప్రబోధకులు, గాంధేయ వాదులు తల్లాప్రగడ ప్రకాశరాయుడు గారివంటి మహనీయుల పరిచయ భాగ్యం కలిగినది. ఆమె సెకండరీ గ్రేడ్ టీచర్ ట్రెయినింగు పూర్తి చేసి ప్రప్రథమంగా రాజమండ్రి నవభారతి గురుకులం పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేశారు. హరిజన సేవా కార్యకర్తగా, యువకవిగా పేరొందిన పంతగడ బాలకృష్ణగారితో ఆమెకు 1942లో తారకంగారి ఆచార్యత్వంలో వివాహం జరిగినది.

1951 నుండి శేషమ్మ - బాలకృష్ణ దంపతులు ఏలూరులో ఉద్యోగరీత్యా స్థిరపడ్డారు. వారిరువురూ తమ రచనా వ్యాసంగాన్ని వదిలిపెట్టకుండా ఎన్నో చైతన్య వంతమైన రచనలు చేశారు. ఈ దంపతుల సహాయ సహకారాలతో ఆంధ్ర బ్రహ్మ సమాజ సమ్మేళనములు భీమడోలు, పూళ్ళ, కైకరం గ్రామాలలో, ఏలూరు పట్టణములోను, పల్నాడు తాలూకా గురజాల (1967)లోను ఘనంగా నిర్వహించబడ్డాయి.

శేషమ్మగారు గీతాంజలిని సరళమైన శైలిలో తెనిగించి తనదైన ముద్ర వేశారు. 'పండ్లరాశి', 'అవతలిగట్టుకు' కూడా రవీంద్రుని రచనలకు అనువాదములే. ఆమె 'రామకృష్ణ శతకము', 'బ్రాహ్మవనము', 'ప్రేమాంజలి', 'పశ్చాత్తాపము' మొదలగు రచనలు చేసి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. వీరి కవితలు, వ్యాసాలు బ్రహ్మధర్మ పత్రికలు "ధర్మజ్యోతి", "ధర్మసాధని"లలో ఎక్కువగా ప్రచురించబడినవి.

శేషమ్మగారి రచనల విషయానికొస్తే చాలామందికి తెలియని సామాజిక కోణం కూడా వారి కవిత్వంలో కనిపిస్తుంది. దళితవాదం, స్త్రీవాదం కూడా వారి కవితల్లో చోటు చేసుకున్నాయి. "ప్రస్థానం! ప్రస్థానం! పథహీనుల ప్రస్థానం!" అంటూ ఓ కవితలో దళితుల గమ్యం ఏది? వారి దేశం ఎక్కడ? అని ప్రశ్నించారు. స్త్రీకి సమాజంలో సముచిత గౌరవం లభించినప్పుడే నిజమయిన స్వాతంత్ర్యమని ఆమె చెబుతుండేవారు. మత ఛాందసవాదులు, పురుషాధిక్య భావజాలం కలిగినవారిని ఆవిడ వ్యతిరేకించేవారు.

శేషమ్మగారు 2016 డిశంబర్ 12న తన అంతిమ శ్వాస విడిచారు. ఆమె జీవితం బ్రహ్మసమాజంలోని నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అనడంలో అతిశయోక్తి లేదు. ✦

# ఆచార్య పున్నావఝ్ఝుల సీతారామబ్రహ్మంగారు

– డా॥ గోగులపాటి లక్ష్మీపతి

బ్రహ్మసమాజ ఆచార్యులు, బ్రహ్మధర్మ నిష్ణాతులు, "ధర్మసాధని" పత్రిక గౌరవసంపాదకులు. ఆచార్య పున్నావఝ్ఝుల సీతారామబ్రహ్మంగారు.

వారి ఆజానుబాహు స్వరూపం, గంభీర సుస్వరం బ్రహ్మసమాజికులకు సుపరిచితం. ఆధునిక కాలంలో బ్రహ్మధర్మ సిద్ధాంతంపై విశేషమైన విస్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి ఆచార్యవర్యులు తప్ప మరొకరు లేరనడం అతిశయోక్తి కాదు. పృచ్ఛకుల సందేహాలకు వివరంగా, నిర్ద్వంద్వంగా సమాధానం చెప్పగలగడం సీతారామ బ్రహ్మంగారి విశిష్టత. ఎంతో మంది జిజ్ఞాసువులకు వారు బ్రహ్మధర్మ జ్ఞానం కలిగించారు. నిగూఢ విషయాలను విడమర్చి సుబోధకం చేయగల ప్రతిభాశాలి. బ్రహ్మధర్మ సిద్ధాంతం, విశ్వాసం, అనుష్ఠానంపై అధికారయుతంగా ప్రసంగించే మేధావి.

తండ్రి వెంకట సుబ్బారావుగారి విశాల హృదయం, కందుకూరి వీరేశలింగం పంతులుగారి సంస్కరణోత్తేజం, బ్రహ్మానంద కేశవచంద్రసేన్, సీతానాధ తత్త్వభూషణ్, పండిత శివనాధశాస్త్రి వంటి బ్రహ్మసమాజ దిగ్గంతుల అవగాహన, బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి ఆధ్యాత్మికత సీతారామబ్రహ్మంగారిని ప్రభావితం చేసి, వారి భావాలను రూపుదిద్దాయి. ఆధ్యాత్మిక విషయాలపై చర్చలలో, వాదంలో ఎదుటి వ్యక్తి అంతస్తుకు చలించని నిష్కర్ష వీరి స్వభావం. వీరి ఉపాసనలు భక్తి భావభరితములై భగవంతునితో ముఖాముఖి సంభాషించినట్లుండి ఉత్తేజం కలిగించేవి; రచనలు ఉదాత్తమైన శైలితో, సూక్ష్మమైన ధర్మ వివరణతో గంభీర విషయాలను కూడా సరళ భాషలో సులభగ్రాహ్యం చేసేవి. వారితో పది నిమిషాలు మాట్లాడితే ఎన్నో విషయాలు నేర్చుకునే వారము; కొంచెం సేపు వారి దగ్గర కూర్చుంటే సందేహాలు తీరిపోయేవి. ఏకేశ్వర విశ్వాసం లోతుపాతులు, అర్థవైశాల్యం, భావౌన్నత్యంపై వారి వివరణ ఆశ్చర్యకరం. ఏకేశ్వర ప్రార్థన, ఆధ్యాత్మికోపాసన లక్ష్యం, విధానం, విశిష్టతపై వారి విశ్లేషణ అసామాన్యం.

"ధర్మసాధని" పత్రికకు గౌరవ సంపాదకులుగా పత్రిక నిర్వహణలోని మెలకువలు బోధిస్తూ అందరికి ఎంతో ధైర్యాన్ని, స్ఫూర్తిని కలిగించి పదకొండు సంవత్సరాలు ఏకధాటిగా పత్రిక నడిపించారు. పత్రిక స్వరూపం, రచనల ఎంపిక, వ్యాసములను ముద్రణయోగ్యంగా సవరించుటలోని ధర్మసూక్ష్మత, సంపాదక బాధ్యతలు ఎప్పటికప్పుడు తెలియజెప్పుతూ సంపాదకవర్గానికి చేయూతనిచ్చారు. సుదీర్ఘ జీవిత యాత్రలో ఎదురైన ఇబ్బందులకు, కష్టాలకు చిరునవ్వుతో స్వాగతం పలుకగలిగిన ధీరోదాత్తులు వారు. భగవంతునిపై విశ్వాసమే ఆలంబనగా ధీర గంభీర వృత్తిలో అన్ని బాధలను మౌనంగా భరించారు. జీవిత చరమదశలో ఆరోగ్యం క్షీణిస్తుంటే, దేహం విడచిపెట్టవలసిన తరుణం ఆసన్నమవుతున్నదని గ్రహించి, బ్రహ్మధర్మ వ్యాప్తికి, "ధర్మసాధని" పత్రిక అభివృద్ధికి ఎన్నో సూచనలందించారు. పదకొండు సంవత్సరాలు నిరాఘాటంగా పత్రిక నిర్వహించగలిగామన్న సంతృప్తితో జీవితం చాలించారు. 1912 మే 20 వ తారీకున గుంటూరు పట్టణంలో ఉదయించిన కాంతి పుంజం 96 సంవత్సరాలు భారత దేశమంతటా పర్యటించి, ఎన్నో ప్రదేశాలలో తన విజ్ఞాన జ్యోతి ప్రసరింపచేసి, ఎందరో జిజ్ఞాసువులకు వెలుగునిచ్చి, బ్రహ్మధర్మ వ్యాప్తికి, బ్రహ్మసమాజ పటిష్ఠతకు అంతిమ శ్వాస వరకు అవిశ్రాంత కృషి చేసి, 2008 జనవరి 31వ తారీకున హైదరాబాదులో ఉపశమించింది. బ్రహ్మసమాజం, "ధర్మసాధని" పత్రిక ఆప్తుని కోల్పోయినవి. ఇది తీర్చుకోలేని లోటు, మరచి పోలేని విషాదం.

ఆచార్యులవారు పాంచభౌతిక దేహంతో లేకపోయినా, బ్రహ్మజ్ఞానంతో విశాలమైన వారి ఫాలతలం, సున్నిత హాస్యంతో మిలమిలమెరిసే వారి నేత్రద్వయం, ఆత్మీయత ప్రదర్శించే వారి చిరునవ్వు, బ్రహ్మసమాజీకుల హృదయాలలో సుస్థిరం. ఇంతకు ముందు జరుగని పద్ధతిలో బ్రహ్మధర్మ వ్యాప్తికై పునశ్చరణ తరగతులు, బ్రహ్మోపాసకుల శిక్షణ తరగతులు, బ్రహ్మధర్మ సిద్ధాంతం, అనుష్ఠానంపై ఎన్నో రచనలు, బ్రహ్మోపాసనా సమయంలో నిత్యపఠనం కొరకు ఉపనిషన్మంత్ర సంకలనం ఆచార్య పున్నావఝ్ఝుల సీతారామబ్రహ్మంగారు మనకందించిన అమూల్య సంపద. గురువర్యులైన ఆత్మీయ ఆచార్య మహోదయునకు వారి ఆత్మకు శాశ్వత శాంతి ప్రసాదింపుమని కరుణామయుడైన పరాత్పరుని ప్రార్థిస్తున్నాము. ✦

# Benevolent, Universal and Saintly Rammohan

- Kalyanmayee Chattopadhyay

For many many years ago India was dominated by the foreign rulers. The long period of domination made the Indians timid. They never exerted themselves for the removal of the wrongs or for the promotion of public welfare. Their mentality was one submission. Born in Bengal and brought up in that circumstances described above Rammohan rose superior to his environment. In his youth he revolted against the customs of the country and evolved a plan of life entirely of his own. He did not accept anything unless it was sanctioned by reason. He was a free-thinker although he paid respect to the ancient authorities. The chief mission of his life was to make his countrymen think for themselves and seek the guidance of reason. He translated the scriptures and distributed them at free of cost in order to make the people know exactly what the ancient Rishis thought and said.

Endowed with spirituality and towering intellect Rammohan founded 'Brahma Samaj'. He travelled in the countries and learnt much from the scriptures and he found there the presence of single God, who is invisible, all-pervading, all-powerful, the creator of this world. To refrain people from idolatry he tried so zealously, so sincerely and so indefatigably.

The people all over India who had interest in 'Brahma' could grasp Rammohan's principles and they embraced 'Brahma Dharma'. They received Rammohan cordially due to his universalism, due to his broad and liberal outlook. He had versatile scholarship in Sanskrit, yet by his insight he could see that future generation would have to cultivate the western science, technology, industry and economy. Rammohan's contribution to the cause of English Education is outstandingly beneficial to us.

The molder of modern India, the foremost nationalist urged for India's freedom for the first time. Though a nationalist he was never a narrow minded chauvinist. He was endowed with genuine soul, soul that contradicts the world and converts the world. He stood for equality against caste, for science against superstition, for democracy against dictatorship, for the religion of truth and not for the religion of superstition.

Rammohan's scholarly researches on 'Veda and Upanisada', his erudition and outstanding intellect made him renowned celebrity in the world. All the learned men, politicians and cultural people in Britain and France received the distinguished personality with great respect.

Rammohan was a world citizen, he loved all the nations. He was a lover of freedom. To greet tri-colour Flag of France, he hurried to salute the Flag and broke his leg, he uttered, 'glory, glory, glory to France'. He denied the arranged feast at the defeat of the Naples.

When Italy lost its freedom by the attack of the Austrian he told, 'enemies to liberty and friends of despotism have never been and never will be successful'.

He rejoiced at the release of people from tyranny. He grieved when autocracy would snatch away proper rights. He was noble and robust enough to protest any wrong done by the British. While in London he

attended all the sessions in the parliament to make the reform bill to be passed in favor of India. He claimed the justice for the Indian Juries, freedom of press, modified land revenue etc. He was tormented by the cries of the widows. He could not take rest until he could abolish the cruel system of 'Sati-Daha', Rammohan relaxed on 11th July 1833 when appeal for the 'Sati' rejected by the Privy Council.

His great humanitarian service to the mankind was fully recognized by the Indians as well as by the people all over the world. He breathed his last with the word 'Aum' and ladies /and nobles who were present there bent down their head, to this great and distinguished personality. Rammohan could not confine himself to certain scripture. He dedicated himself to the service of man and absorbed himself in the thought of divine.

He composed so many divine songs to be sung in 'Brahma Upasana'. Rammohan, was one of the greatest religious genius the country has ever produced. He was a true successor of the great Rishis of older age, the saints of bygone days. His nature was essentially spiritual and saintly. We are proud of this great man and pay our sincere respect to him. (Taken from Souvenir 2017) ✧

# Sri Raghupathi Venkataratnam Naidu

**- K. Rajini**

Brahmarishi Venkataratnam Naidu was one of the great luminaries. He rose to great heights in the public life of the country and made a mark as a great educationist, ardent Brahmo, social reformer, and a saint par excellence. No name has been so revered and respected as Sri Raghupati Venkataratnam Naidu's in the Madras Presidency. He was a disciple of Sri Kandukuri Veereshalingam, a well-known Brahmo and social reformer. He has been described as "the most powerful orator".

DEWAN BAHADUR Sir Raghupathi Venkataratnam Naidu was born on 1st October 1862 at Machilipatnam, Andhra Pradesh. He comes from a well-known family marked for its honesty, courage and faithfulness. His father Appayya Naidu worked as a subedar (highest army rank) in Madras under the British Army. His mother Raghupathi Sheshamma was deeply religious in her nature. She had great ability to manage her family and feed the poor people.She used to respect people irrespective of their religion.Sri Venkata Ratnam was influenced to a great extent by his mother.

Sri Raghupathi Venkataratnam Naidu was brought up in north India. He started his school at the age of twelve in Zilla High School, Chaanda under the guidance of Deenanath Benarji and Gangadhara Mukharji. He learned Persian and Urdu. While learning the Persian language, he learned and realized that "God is only One", which began to raise doubts about the traditional methods of worship. Throughout his formative years he displayed a keen interest in Sufism and sensitivity to social reforms. After his father's transfer to Hyderabad, he joined the Nizam's High School, Chadarghat where Dr. Aghornath Chattopadhyaya, father of Sarojini Naidu, was the Principal of the School. Later he joined Madras Christian College whose principal was Dr. Miller. He admired and revered Dr. Miller

who remained till the end of his life, his chief Guru. Sri Venkataratnam obtained his MA degree in 1891.

After completing the masters degree, he worked as a secondary school teacher in Eluru, Rajamahendravaram, and as lecturer in Machilipatnam during the period of 1886-1888. During his stay at Machilipatnam, he played a significant role in the establishment of Prarthana Samaj there in 1887. Venkata Ratnam left for Madras in 1888, but he came back in 1894 as a lecturer in the Noble College, and stayed there till 1899. This was an eventful period in the history of the Samaj at Machilipatnam. The orthodox sections of the Town were very worried about the growth of Brahmo Samaj and raised a hue and cry that "Hinduism was in danger", and appeals were sent to the higher missionary authorities to relieve him of his lecturer post in the Noble College. The college authorities brought pressure upon Venkata Ratnam to resign. He left the job and went to Secunderabad. There Mahboob college authorities welcomed him and offered him the post of Principal where he continued till 1904.

In 1905, he was appointed as the principal of Pithapuram Raja's College at Kakinada. He became very famous for his efficient administrative skills and teaching excellence. As a teacher his main concern was always the welfare of his students. Many admired him and chosen their profession as teaching. From 1905 till the death of Venkata Ratnam in 1939, the Rajah of Pithapur was drawn into Venkataratnam's magnetic field. Theirs was a relationship of filial-parental love. Venkata Ratnam was a beloved preceptor to the Raja, who was like a son to him. Under the compelling influence of his lifelong friend and revered guru, the Maharaja of Pithapuram helped progressive movements in Andhra and distinguished himself as a patron of education and as a philanthropist.

Sri Naidu's views on reform were modeled on the views of Bengali philosophers, especially Brahmo philosophers. He belonged to the second generation of Brahmos in Madras state. He worked for the eradication of un-touchability and up-liftment of the suppressed caste people. A philanthropist in action, he provided shelter to orphans in his residence and gave them free education. Sri Naidu laid stress on social purity: "To pursue pleasure as the purpose of life is the animal, to subject pleasure to the purpose of life is human for whom the spectacle of public and temple nautch dancing by women (devadasis) of doubtful chastity and liquor consumption by cultivated men, were disgraceful blemishes on Indian Society". He had a lofty conception of social purity and to him "Purity is to character, what symmetry is to beauty-not an accident of adornment but an essential of structure". Naidu challenged the current religious beliefs and social practices of the Hindus as not being in consonance with the scriptures. He advocated female education, supported widow remarriages, denounced polygamy and tried to rationalize Hindu doctrines. He started his work in the historic town of Machilipatnam, with the Social Purity Association for watching or improving the moral character of its members and others. Its members were required to take a pledge to stop nautch parties and not to attend them. In this crusade against prostitution another great man Darisi Chenchayya stands prominent.

The chief objectives of "Social Purity association" are ;

- The total abstinence from intoxicating drinks
- Purity of private life
- The abolition of the Devadasi system
- The abolition of Prostitution.

**(To be Continued)** ✧

# Trust Deed of Brahmo Samaj

On August 20th, 1828 the first assembly of the Brahmo Sabha was held at Kolkata (Calcutta), India. this Sabha was convened by religious reformer Raja Ram Mohan Roy for his family and friends settled there. These were essentially informal meetings of Bengali Brahmins, open to all Brahmins, and there was no formal organization or theology as such. On January 8th, 1830 influential members of the closely related Kulin clan of Tagore (Thakur) and Roy (Vandopadhyaya) zumeendar Family mutually executed the Trust Deed of Brhmo Sabha for the first Adi Brahmo Samaj place of worship on Chitpore Road (now Rabindra Sarani), Kolkata, India with Ram Chandra Vidyabagish as first resident superintendent. In November 1830, Ram Mohan Roy left for England, leaving the Trust Deed as legacy for his successore

In addition to being a legal document, the (Banian) Trust Deed of 1830 settles some basic principles of Brahmo Samaj which are as below:

- A place of public meeting of all sorts and descriptions of people without distinction as shall behave and conduct themselves in an orderly sober religious and devout manner,

or,

- The worship and adoration of the Eternal Unsearchable and Immutable Being who is the Author and Preserver of the Universe, but not under or by any other name, designation or title peculiarly used for and applied to any particular being or beings by any man or set of men whatsoever,

and,

- That no graven image, statue or sculpture, carving, painting, picture, portrait or the likeness of anything shall be admitted within the said messages building, land, tenements, hereditaments and premise,

and,

- That no sacrifice, offering, oblation of any kind or thing shall ever be permitted therein, and that no animal or living creature shall within or on the said message building, land, tenements, hereditaments and premises be deprived of life either for religious purposes or for food,

and,

- That no eating or drinking (except such as shall be necessary by any accident for the preservation of life) feasting or rioting be permitted therein, or thereon,

and,

- That in conducting the said worship and adoration, no object, animate or inanimate, that has been, or is, or shall hereafter become or be recognized as an object of worship by any man or set of men shall be reviled or slightingly or contemptuously spoken of or alluded to, either in preaching, prayer or in the hymns or other mode of worship that may be delivered or used in the said message building,

and,

- That no sermon, preaching,

discourse, prayer or hymn be delivered, made or used in such worship but such as have a tendency to the promotion of the contemplation of the Author and Preserver of the Universe, to the promotion of charity, morality, piety, benevolence, virtue and the strengthening of the bonds of union between men of all religious persuasions and creeds,

and,

- Also that a person of good repute and well known for his knowledge, piety and morality be employed by the said Trustees or the survivors or survivors of them or the heirs of such survivor or their or his assigns as a resident superintendent and for the purpose of superintending the worship so to be performed as in herein before stated and expressed,

and,

- That such worship be performed daily or least as often as once in seven days.

# Dr. T. Rajyalakshmi Sasibhushan

Dr. T. Rajyalakshmi was born to a renowned Brahmo Acharya Sri Tarakam (Kambhampati Rama Sastry) and Suguna Mahalakshmi as their second daughter on 14.09.1929. She was the grand daughter of the well – known Andhra Social Reformer, Scholar and educationist Sri Raghupati Venkataratnam.

Dr. Rajyalakshmi obtained her Masters degree in Marine Biology from Andhra University and then joined the Central Inland Fisheries Research Institute as a Research Scholar and Scientist. She obtained a doctorate in Marine Biology from the same university. After several years of well acclaimed scientific research on brackish water prawn culture she became the director of central institute of Brackish water Aquaculture in Chennai. Before becoming the Director of the top ranking brackish water aqua – culture institute in India, she acquired a Master's degree in Marine Administration from the University of Rhode Islands, USA.

Meanwhile she was married to Dr. T. Shashibhushan, a cytogeneticist with post graduate and doctoral degrees from Calcutta University and University of Rostock in East Germany. Her Father in law was also an eminent Brahmo of Andhra Pradesh. Dr. T. Sashibhusan Garu was also an ardent Brahmo, president of Kakinada Brahmo Samaj and Editor of 'Dharma jyoti' till his last in 2009.

This scientist couple with devoted Brahmo identity led a very distinguished life at personal, social and professional level. They were loved and respected by the entire Brahmo Community of the country. Unfortunately after leading a very fruitful life of devotion and service to Brahmo Samaj in general and Kakinada Brahmo Samaj in particular Dr. Sashibhushan Garu left this mortal world earlier.

Dr. Rajyalakshmi though very much shocked at the sudden demise of her life partner, surrendered to God's wish, and immediately took the reins into her hands and managed the Kakinada Brahmo Samaj and periodical 'Dharma jyothi' as their president and Editor respectively. In addition, she also led the Brahmo Conference Central Organization as its President from 2009-2015 with distinction. Her editorials in 'Dharma Jyothi' were always very inspiring and path breaking for the Brahmo Community

and general readers. Dr. Sashibhushan and Dr. Rajyalakshmi were the life and soul of Kakinada Brahmo Samaj.

We cannot forget the contribution of Dr. Rajyalakshmi in reviving the almost defunct Puri Brahmo Samaj, during her tenure of service at Puri (Odisha) as Director CIFR. The couple used to visit Balasore and Puri Brahmo Samaj'es very often and were interested in improving Brahmo Samaj activities in Odisha. They were like the guardian Angels to many of us.

Dr. T. Rajyalakshmi Sashibhushan Passed away on 24.11.2016 at Kakinada.

(Taken from Souvenir 2017) ✧

# Are the same Brahmos?

**- Sucheta Pradhan**

Sometimes, I ask this question to myself, do we, the children of those pioneer Brahmos retain the values our forefathers cherished; the values for which they were known and respected. To uphold their values and principles they had to sacrifice things that were dear to them. Still they remained undeterred. For embracing the new faith that went against the tenets of the Hindu religion they were forced to give up their hearth and homes, spending days in hiding in fear of community leaders and coming home stealthily at night to eat and rest, or worse, banished from the village altogether. If not banished, then the whole family would be ostracized by the community. Their dead wouldn't be allowed to be cremated in the village. But those stalwarts never bowed to the dictates of their oppressors. Their truthfulness was legendary. In my childhood I had heard stories of my grandfather, an advocate, who never accepted any false cases. On refusal, the client would go to the next-door lawyer. He never repented losing his clients to his neighbor who was also his good friend. Although, at that time I thought otherwise, but upon growing up I understood how difficult it is to prove an innocent man not guilty. Such was his image that the day he died, the court where he practiced remained closed in his honor.

This may not be an isolated case. Those were the days when the Brahmo name was washing away all the ills and vices in the Hindu community where high priests and caste Hindus were oppressing and dictating over the rest. Those who stood up against all these oppression and hypocrisy stood tall among others, and they were the pioneer Brahmos. But where are their progeny? Are they hiding away within the country, or gone and settled abroad to a greener pasture? Are we, the Brahmos who are living in the country, doing anything worthwhile, except for meeting once a year for our "*utsab*", or sometimes attending the annual conference? We are not doing anything worthwhile, the way Raja Rammohun Roy or Maharshi Debendranath and so many others did during their time. The example they had set had influenced the youth for the next couple of generations who then worked really hard for a new awakening of the society. But now, there is feeling of complacency among our generation of Brahmos, a feeling of achievement. We feel our nation is reaping the benefit of our ancestor's struggle to bring in social reforms, and we don't need to do anything more. Is it true? To some extent it may be true as many laws have been promulgated

to protect women and the oppressed classes. They are getting education. But are they safe in this country? Every day there is a new incidence of brutality. Everybody knows how fundamentalism is raising its ugly head again in our country. There is religious bigotry, vigilantism, vandalism and much more in the name of religion. Are we going to remain silent? Nowadays, being secular is thought to be fashionable. When India hadn't started using the word "*secular*", Rammohun had studied all the scriptures of different faiths; and taking the essence of each faith, established the Brahmo Samaj. Now with the rise of fundamentalism, we have to resurrect ourselves. We have to follow in the footprints of our ancestors and bring back the glory of our faith.

I have talked about our ancestors at length. Let me also narrate an incident in the recent past. It happened in last year's conference in Shantiniketan. On the second day we went to visit Rabindranath's ashram, we travelled in groups in different vehicles. While taking a round of the Kala Bhavana we were accosted by many a peddler. One of them was a *gamchha* (India towel) seller. Those *gamchhas* were very cheap, only 20 rupees per piece. We crowded around him and happily bought one piece each and proceeded ahead. After some time the seller rushed towards us and asked the gentleman who was with us to show the piece of *gamchha* he had sold him. He said, he most probably gave him two instead of one as he was short of one. The gentleman refused to comply. He said he got only one. Even after repeated requests he remained adamant. He said it was the *gamchha* seller's fault that he didn't check before selling. Though the poor man admitted his mistake, saying there were so many people buying at the same time that he couldn't keep track, and now that he had found out about his loss he remembered giving him two. He just wanted to check. All his pleading fell on deaf ears. His fellow travelers also requested him but the gentleman stood his ground. He made it obvious who was at fault. It was an embarrassing moment for the rest of us. I felt bad for the poor peddler. 20 rupees meant a lot to him, whereas, to us it wasn't much.

What I mean by narrating this incident is that degeneration has already started setting in and we should check this downfall before it is too late. Our forefathers were committed towards our society's poor and downtrodden. Let's not forget this. Before the last Brahmo disappears from the face of the earth, let us set our goal straight.

(Taken from souvenir 2016)

## విరాళములు

| తేది | దాతపేరు | సొమ్ము | సందర్భము |
|---|---|---|---|
| 01.01.2018 | శ్రీ సిలువేరు సుదర్శన్ | 232/- | 1. మామ చౌటి ముత్తన్న గారి 12 వ వర్ధంతి (మార్చి 15)<br>2. ధర్మపత్ని శ్రీమతి ముక్తా 65 వ జన్మదినము (మార్చి 16) |
| 23.01.2018 | మెడ్‌బ్లూమ్స్ | 10,000/- | |

వీరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.

**ధర్మసాధని పత్రికలో నూతనముగా సభ్యత్వము తీసుకున్న పాఠకుల వివరములు**

| పాఠకుని పేరు: | పాఠకుని ఊరు: |
|---|---|
| 1. పుసర్ల వెంకటేశ్వర రావు | బాలాజీపేట |
| 2. శ్రీనివాస ఆర్య | గంగంపేట్ |
| 3. అశోక్ | లింగమ్ పల్లి |

## ఆహ్వానము

**ఓమ్! బ్రహ్మకృపాహి కేవలమ్!**

**ప్రియ సోదరీ - సోదరా!**

భగవదనుగ్రహము వలన ఆంధ్రబ్రహ్మ సమాజ 80వ వార్షిక సమ్మేళనం నిర్ణయించడమైనది.

**తేదీలు** : 24, 25 మార్చి, 2018 (శని మరియు ఆదివారములు).

**వేదిక** : దక్కన్ బ్రహ్మసమాజ మందిరము, హనుమాన్ టేక్‌డి, ఆబిడ్స్, హైదరాబాద్ - 500001.

కావున అన్ని బ్రహ్మ, ప్రార్థన సమాజ సభ్యులు, అభిమానులు, సానుభూతి పరులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదము చేయవలసినదని కోరుచున్నాము.

**సంప్రదించుట కొరకు** : చల్లా కేశవచంద్, అధ్యక్షులు, ఫోన్ నంబర్ : 9885721948
అజయ్ గౌతమ్, కార్యదర్శి, ఫోన్ నంబర్ : 9848516337

## Invitation

**Om! Brahma Krupaahi Kevalam!**

**Dear all,**

We are pleased to inform that with the grace of Almighty the 80th session of Andhra Brahma Samajam Anual Conference is being organized at Hyderabad this year.

**Dates** : 24th and 25th March, 2018 (Saturday & Sunday).

**Venue** : Deccan Brahma Samaj Mandir, Hanuman Tekedi, Abids, Hyderabad - 500001.

We request all Brahma and Prarthana Samaj members, and all our well Swishers to Participate actively and make the event successful.

**Contacts** : Challa Keshav Chand, Phone No: 9885721948
Ajay Goutham, Phone No: 9848516337

## విషాద వార్త

మచిలీపట్నం బ్రహ్మసమాజ కార్య నిర్వాహక సభ్యుడు శ్రీ పాలకుర్తి సూర్యప్రసాద్ మరణించారు. ఆయన చాలా కాలం 'ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా'లో పనిచేసారు. తన పదవీ విరమణ అనంతరం బ్రహ్మసమాజములో క్రియాశీల సభ్యుడుగా ఉండి అన్ని కార్యక్రమాలలో ఎంతో చురుకుగా పని చేసేవారు.

# బ్రహ్మ సమాజ క్యాలెండర్
## (ప్రాముఖ్యము గల దినములకు అనుగుణముగా)

- చల్లా కేశవచంద్

బ్రహ్మసమాజ ముఖ్య పండుగలు, ప్రముఖుల జయంతి, వర్ధంతుల సమాహారం కూర్చడానికి ప్రయత్నించాము. ఇది ప్రారంభం. ఇంకా ఎంతోమంది ప్రముఖుల పేర్లు ఇందులో వచ్చి ఉండకపోవచ్చును. కనుక మీ స్ఫురణకు వచ్చిన ఇతర ప్రముఖుల వివరములు పంపితే ఈ క్యాలెండర్‌ను ఇంకా విస్తృతము చేయగలుగుతాము. మీ అందరి సహకారము ఆశిస్తున్నాము. ఈ సంచికలో మార్చి మరియు ఏప్రిల్ నెలల క్యాలండర్‌ను ప్రచురించాము.

సంపాదకులు

### ఏకం ఏవా అద్వితీయం బ్రహ్మం సన్నామ రూప వివర్జితం

అద్వితీయాయ కాలాంతకాయ

| మాసము: మార్చి | | మాసము: ఏప్రిల్ | |
|---|---|---|---|
| తేది: | | తేది: | |
| 2 | శ్రీరామచంద్ర విద్యాబగిష్ వర్ధంతి (1945) | 15 | మాచిరాజు సీతాపతిరావు జయంతి (1904) |
| 8 | యండమూరి వెంకట రమణ జయంతి (1911) | 15 | తల్లాప్రగడ ప్రకాశరాయుడు జయంతి (1893) |
| 9 | దేశిరాజు పెదబాపయ్య వర్ధంతి | 16 | కందుకూరి వీరేశ లింగంపంతులు జయంతి(1848) |
| 16 | కామరాజు హనుమంతరావు వర్ధంతి (1976) | 25 | పెద్దాడ రామస్వామి జయంతి (1892) |
| 17 | దాకారపు అప్పారావు జయంతి (1914) | 27 | పాలపర్తి నరసింహం వర్ధంతి (1965) |
| 18 | గోగులపాటి వెంకయ్య వర్ధంతి (1960) | | |
| 24 | అభయశర్మ వర్ధంతి (2004) | | |
| 24 | నాభి జగన్నాధరావు వర్ధంతి (1976) | | |
| 25 | జనమంచి కామేశ్వరరావు వర్ధంతి (2006) | | |
| 30 | దాకారపు అప్పారావు వర్ధంతి (1989) | | |

**గమనిక :** ధర్మసాధనిలో గత రెండు సంవత్సరాలుగా ప్రచురింపబడుతున్న యజుర్వేదములోని 40వ అధ్యాయం నవంబర్ 2016 సంచికతో పూర్తి అయింది. ఈ శ్లోకాలను సంకలనం చేసి పుస్తకరూపంలో ప్రచురించాము. వాజసనేయ సంహిత పేరుతో ప్రచురించబడిన ఈ పుస్తకం ఉచితముగా లభ్యమగుచున్నది. ఆసక్తి గలవారు ఈ ఆసక్తి గలవారు ఈ పుస్తకం కొరకు క్రింది అడ్రస్‌కుగానీ, ఫోన్ నెంబర్‌లకుగానీ లేదా email కు సంప్రదించగలరు.

**Note :** The publication of Yajurvedam 40th chapter which was being published since last 2 years has been completed with november 2016 addition. Those slokas are collected and published in the form of a book titled “Vajasaneya Samhitha” is available free of cost. People interested in this book can contact us through address, phone numbers or email address mentioned below.

Hyderabad Deccan Brahma Samaj Mandir, Hanuman Takedi, Abids, Hyderabad - 500001.

E-mail: info@dharmasadhani.org

Phone: 07093927442, 07093927443.